RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,
సంపుటి: 16 | సంచిక : 37 | శుక్రవారం15.5. 2026 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన విలేకర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

## లేడీస్ హాస్టల్ బాత్ రూమ్‌లో మహిళా అనుమాస్పదంగా మృతి

**జూబ్లీహిల్స్ :(తెలంగాణ వాణి)**

ఓ లేడీస్ హాస్టల్ టెర్రస్ పైన ఉన్న బాత్ రూమ్‌లో అనుమానస్పదంగా మృతి చెందిన మహిళా మృతదేహం లభ్యమైన ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ, కృష్ణ జిల్లా విజయవాడ అర్బన్ ప్రాంతానికి చెందిన ఇడుపల్లి హరిత (36) పని నిమిత్తం 10 ఏళ్ల క్రితం హైదరాబాద్ వచ్చింది. లేడీస్ కి మెహిందీ ఇతర పనులు చేసుకుంటూ, మధురానగర్ లోనీ భార్గవి లేడీస్ హాస్టల్ లో నివసిస్తూ ఉంటుంది. హరిత (36) హాస్టల్ భవనం పైభాగంలో ఉన్న టెర్రస్‌లో నివసిస్తుంది. మృతురాలికి థైరాయిడ్ సమస్య తో , అలాగే ఊబకాయం సమస్య తో బాధపడుతున్నట్లు ఆమె తల్లి తెలిపారు. మూడు రోజుల కిందట ఆమెకు అనారోగ్యంగా ఉందని తల్లి పోలీసులకు తెలిపారు.నేపథ్యంలో బుధవారం సాయంత్రం భార్గవి లేడీస్ హాస్టల్ ఓనర్ టెర్రస్‌పై ఉన్న బాత్రూంలో దుర్వాసన వస్తుందని వెళ్లి చూడగా బాత్ రూమ్ లో హరిత విగత జీవిగా పడి ఉంది. వెంటనే అప్రమత్తమై మధురానగర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పరిశీలించగా.. తల వెనుక భాగంలో గాయమై ఉన్నది. అనారోగ్య కారణంగా కాలు జారి పడి తలకు గాయం అవ్వడంతో ఆమె మరణించినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

## మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది..

**హైదరాబాద్ తెలంగాణ వాణి)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర మహిళా కమిషన్‌లో సభ్యురాలిగా నియమితులైన నల్గొండ జిల్లాకు చెందిన చిట్యాల శ్వేత ఇవాళ హైదరాబాద్‌లోని మంత్రుల సముదాయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, మహిళా ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన వీరవనిత చాకలి ఐలమ్మ మనుమరాలు చిట్యాల శ్వేత రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులవడం గర్వకారణమన్నారు. సామాజిక న్యాయం, మహిళా హక్కుల పరిరక్షణ కోసం పోరాడిన కుటుంబ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆమె సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత, గౌరవం, సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా కమిషన్ మహిళల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, చట్టపరమైన సహాయం అందించడంలో కీలక భూమిక పోషిస్తుందని పేర్కొన్నారు.

## దొడ్డి దారిన చైర్మన్ పోస్ట్ కొట్టేయడానికి స్కెచ్..

**హైదరాబాద్ తెలంగాణ వాణి)**




మహిళల ఆర్థిక సాధికారతకు తోడ్పాటునివ్వాల్సిన స్త్రీనిధి సంస్థ అక్రమార్కులకు అడ్డాగా మారిందని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రిటైర్ అయి 14 ఏళ్లవుతున్నా సంస్థను తన గుత్తాధిపత్యంలో పెట్టుకొని అనేక అక్రమాలకు కారకుడైన ఎండీ ఇప్పుడు దొడ్డి దారిన సంస్థ ఎక్స్ అఫీషియో చైర్మన్ పోస్ట్ కొట్టేయడానికి స్కెచ్ వేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ పెద్దల అండదండలతో ఈనెల 16న స్త్రీనిధి ఉద్యోగుల సమావేశంలో ఎక్స్ అఫీషియో చైర్మన్ పోస్ట్ కొట్టేయడానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఈనెల 23తో సంస్థ ఎండీగా కాలపరిమితి ముగుస్తుండటంతో ఎలాగైనా సంస్థను తన చెరలోనే ఉంచుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమార్కులను దొడ్డిదారిలో కీలక పోస్టుల్లో కొనసాగించేందుకు ఎంతకైనా దిగజారడం విచారకరం అన్నారు. తన శాఖలో జరుగుతున్న అక్రమాలపై మంత్రి సీతక్క స్పందించి స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్త్రీనిధిలో ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా జరిగేలా ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు

## పంచదార ఎగుమతులపై కేంద్రం నిషేధం

**ఢిల్లీ (తెలంగాణ వాణి)**



పంచదార ఎగుమతులపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎగుమతులను తక్షణం నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. దేశీయంగా చక్కెర ధరలు పెరగకుండా, సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ పరిధిలోని విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం.. ముడి, తెల్ల, శుద్ధి చేసిన చక్కెరలకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టంచేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకు లేదా తదుపరి ఆదేశాలు జారీ అయ్యేవరకు ఈ నిషేధం కొనసాగుతుందని తెలిపింది. అయితే, ఈ ఉత్తర్వులకు ముందే లోడింగ్ ప్రారంభమైనా, చక్కెర నిల్వలను కస్టమ్స్‌కు అప్పగించినా వాటి ఎగుమతులకు అనుమతిస్తామని వెల్లడించింది. కాగా.. ఇప్పటికే కుదిరిన ఒప్పందాల ప్రకారం ఐరోపా, అమెరికాకు ఈ ఎగుమతుల నిషేధం వర్తించదని ప్రభుత్వం పేర్కొంది.



## 16న అండమాన్‌కు 'నైరుతి'

- **వచ్చే రోజుల్లో ఉష్ణోగ్రతలు గరిష్ఠస్థాయికి**
- **హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**

నైరుతి రుతుపవనాలు ఈ నెల 16నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్ నికోబార్ దీవుల ప్రాంతంలో ప్రవేశించే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారిందని పేర్కొన్నది. గురువారం నుంచి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నదని వెల్లడించింది. ఈనెల 22 వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపుతాడని హెచ్చరించింది.

గడిచిన 24 గంటల్లో నిజామాబాద్‌లో అత్యధికంగా 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్పూర్‌లో 44.4, కామారెడ్డి జిల్లా బిచ్కుందలో 44.2, సిద్ధిపేట జిల్లా కోహెడలో 43.9, నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో 43.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వివరించింది. వచ్చే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వడగాల్పులు ఎక్కువగా ఉంటా యని 11 గంటల తర్వాత బయటకు వెళ్లే సమయాల్లో తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని సూచించింది. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఈ వారంపాటు జాగ్రత్తగా ఉండాలని కోరింది.

## కేటీఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ బృందం భేటీ

**హైదరాబాద్ తెలంగాణ వాణి)**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆంతో భారత్‌లోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ , కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఆస్ట్రేలియా కాన్సల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ భేటీ అయ్యారు. నందినగర్‌లో జరిగిన ఈ భేటీలో పరస్పర ప్రయోజనాలు , వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ఈ సమావేశంలో ప్రస్తావించారు. గతంలో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవమున్న కేటీఆర్ ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. తెలంగాణ ,ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని ఇరువురు ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ , ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా ఈ చర్చలు కొనసాగాయి.

## నీట్ పరీక్ష రద్దుపై పారదర్శక విచారణ జరగాల్సిందే..

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ తెలంగాణ వాణి)**



నీట్ యూజీ 2026 పరీక్ష రద్దుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. నీట్ పేపర్ లీక్ ఘటనపై పారదర్శకంగా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. పరీక్ష రద్దుతో లక్షలాది మంది విద్యార్థుల్లో ఆందోళన నెలకొందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో దేశవ్యాప్తంగా 22.79 లక్షల మంది విద్యార్థులు షాక్‌కు గురయ్యారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున కేంద్రానికి పలు సూచనలు చేశారు. విద్యార్థుల భవిష్యత్తును పేపర్ లీక్ ఘటనలు దెబ్బతీస్తున్న నేపథ్యంలో పరీక్షల విశ్వసనీయతను కేంద్రం కాపాడాలని రేవంత్ రెడ్డి కోరారు. పేపర్ లీక్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు మళ్లీ ఇబ్బందులు పడకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే, నీట్ అక్రమాలపై పారదర్శకంగా దర్యాప్తు జరపాలని కోరారు. పోటీ పరీక్షలు అవకాశాల వేదికగా ఉండాలే తప్ప విద్యార్థుల జీవితాలను నాశనం చేసేలా మారకూడదని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై కూడా తీవ్ర విమర్శలు గుప్పించారు. పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు, పేపర్ లీక్ వంటి వాటిల్లో బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య పోలిక ఉందంటూ సీఎం రేవంత్ రెడ్డి చురకలు అంటించారు.




**కరీంనగర్ -తెలంగాణ వాణి)**

పట్టణంలోని జ్యోతినగర్ పీఎంజే జ్యువెలరీ షాపులో జరిగిన భారీ దోపిడీ కేసును కరీంనగర్ పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి అంతర్రాష్ట్ర దోపిడీ ముఠాకు చెందిన ముగ్గురు సభ్యులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ అభిషేక్ గౌస్ ఆలం వెల్లడించారు. ఈ దోపిడీ కేసును తమ సిబ్బంది ఒక సవాల్‌గా తీసుకుని, అత్యంత చాకచక్యంగా ఛేదించారని ఆయన కొనియాడారు. ఈ భారీ దోపిడీ వెనుక బీహార్ జైలులో ఉన్న కుప్రసిద్ధ గ్యాంగ్‌స్టర్, 'ది గోల్డెన్ థీఫ్'గా పేరుగాంచిన సుబోధ్ సింగ్ హస్తం ఉందని దర్యాప్తులో తేలిందని సీపీ తెలిపారు. జైలు నుంచే అతను ఈ పథకాన్ని రూపొందించాడని వివరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జాగీర్ సింగ్‌తో పాటు రవీష్ కుమార్, మెహతాబ్ ఖాన్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 51 వేల నగదు, 2 మొబైల్ ఫోన్లు, రెండు సిమ్ కార్డులు, మరియు నిందితులు వాడిన నకిలీ ఆధార్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా సభ్యులు అత్యంత ప్రమాదకరమైన వారని, దోపిడీకి రెండు నెలల ముందే వీరు తెలంగాణకు చేరుకున్నారని సీపీ తెలిపారు. ఖమ్మం, సిద్ధిపేట, పెద్దపల్లి, కరీంనగర్ వంటి పట్టణాల్లో క్షుణ్ణంగా రెక్కీ నిర్వహించారని, పోలీసులకు చిక్కకుండా నకిలీ బైక్ నంబర్ ప్లేట్లు, నకిలీ గుర్తింపు కార్డులను వాడారని పేర్కొన్నారు. మే 3న పీఎంజే జ్యువెలరీ షాపులోకి చొరబడిన దుండగులు, నలుగురు సిబ్బందిని తుపాకులతో బెదిరించి, ఎదురుతిరిగిన వారిపై కాల్పులు జరిపారు. సుమారు రూ. 82.02 లక్షల విలువైన 161.4 తులాల బంగారం, 112 క్యారెట్ల వజ్రాలను దోచుకెళ్లారని సీపీ వివరించారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితులను పట్టుకోవడానికి, చోరీకి గురైన ఆభరణాలను రికవరీ చేయడానికి 5 ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు సీపీ తెలిపారు. త్వరలోనే అందరినీ పట్టుకుని ఆభరణాలను స్వాధీనం చేసుకుంటామని, వ్యాపారులు భయపడాల్సిన అవసరం లేదని, భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తామని హామీ ఇచ్చారు.

## కేరళ సీఎంగా వీడీ సతీశన్

### ఎంపిక చేసిన కాంగ్రెస్ అదిష్టానం

**కేరళ -తెలంగాణ వాణి)**



కేరళ సీఎం పోస్టుపై ఉత్కంఠ వీడింది. ఆ రాష్ట్రానికి తదుపరి సీఎంగా వీడీ సతీశన్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ పదవి కోసం కె.సి.వేణుగోపాల్, రమేశ్ చెన్నితాల నుంచి గట్టి పోటీ ఎదురైంది. చివరకు సతీశన్‌నే ముఖ్యమంత్రి పదవి వరించింది. గత నెలలో జరిగిన కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయం సాధించింది. మొత్తం 140 స్థానాల్లో పోటీపడిన ఈ కూటమి 102 చోట్ల విజయం సాధించింది. అయితే ముఖ్యమంత్రి పదవికి పోటీ ఎక్కువగా ఉండటంతో సతీశన్ ఎంపికకు అధిష్ఠానం పది రోజుల సమయం తీసుకోవడం గమనార్హం. కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. మంచి వక్తగానూ గుర్తింపు వచ్చింది. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, ఎలాంటి గ్రూపు రాజకీయాలకు తావివ్వకుండా సంస్కరణాభిలాషిగా ఎదిగారు.

2001లో పరావూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. పాలనాపరంగా ఎలాంటి అనుభవం లేని సతీశన్‌ను ప్రతిపక్ష నేతగా నియమిస్తూ తీసుకున్న నిర్ణయంపై అప్పట్లో పలువురు అనుమానం వ్యక్తంచేశారు. కానీ ఎల్‌డీఎఫ్‌ను ఎదుర్కొనే నేతగా తనను తాను నిరూపించుకున్నారు.

## నల్లకోటులో హైకోర్టుకు మమత

**పశ్చిమ బెంగాల-తెలంగాణ వాణి)**

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నల్ల కోటు ధరించి.. కలకత్తా హైకోర్టుకు వచ్చారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో చోటు చేసుకున్న హింసాత్మక ఘర్షణలకు సంబంధించిన కేసుపై ఆమె స్వయంగా వాదనలు వినిపించనున్నారు. తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత, న్యాయవాది అయిన కల్యాణ్ బందోపాధ్యాయ్ కుమారుడు శిర్షన్య ఈ పిటిషన్ దాఖలు చేశారు. మమత నల్ల కోటు ధరిస్తూ.. కోర్టుకు వస్తున్న దృశ్యాలను తృణమూల్ కాంగ్రెస్ ఎక్స్‌లో పోస్టు చేసింది. ఇది ఆమె నిబద్ధతకు నిదర్శనంగా అభివర్ణించింది. 'బెంగాల్ ప్రజలకు అవసరమైన సమయంలో ఎప్పుడూ మమత వారికి అండగా నిలుస్తారు. సత్యం, న్యాయం, రాజ్యాంగ విలువల కోసం తన పోరాటానికి కట్టుబడి ఉంటారు. ద్వేషపూరిత రాజకీయాలకు అతీతంగా నిలుస్తారు.

## బాధితురాలి బర్త్ సర్టిఫికెట్లు పరిశీలించండి: హైకోర్టు

### బండి సంజయ్ కుమారుడు భగీరథ్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా

**హైదరాబాద్ తెలంగాణ వాణి)**




కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. తనపై నమోదైన పోక్సో కేసును కొట్టివేయాలని కోరుతూ భగీరథ్ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన విషయం తెలిసిందే. మధ్యంతర బెయిల్‌పై తీర్పును శుక్రవారం వెలువరిస్తామని హైకోర్టు వెల్లడించింది. ముందస్తు బెయిల్‌పై వచ్చేవారం విచారిస్తామని తెలిపింది. పిటిషనర్ తరఫున న్యాయవాది నిరంజన్‌రెడ్డి, పోలీసుల తరఫున పీపీ నాగేశ్వరరావు వాదనలు వినిపించారు.

భగీరథ్ తరఫు న్యాయవాది నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ బాధితురాలి వయసుపై పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పోలీసుల ఛార్జ్‌షీట్‌లో ఆమె వయసు 15 ఏళ్లుగా పేర్కొన్నారన్నారు. కానీ.. జీహెచ్ఎంసీ జారీ చేసిన జనన ధ్రువీకరణ పత్రం (బర్త్ సర్టిఫికెట్)లో 2008 ఉందని.. పాన్ కార్డులో 2010 ఉందని తెలిపారు. 2021లో డ్రైవింగ్‌కు అర్హత లేకుండా పట్టుబడినపుడు బాధితురాలి వయసు 15 ఏళ్లు ఉందని కోర్టు దృష్టికి నిరంజన్‌రెడ్డి తీసుకెళ్లారు. ఛార్జ్‌షీట్, పాన్‌కార్డులో పుట్టినతేదీలు ఒక్కోలా ఎందుకున్నాయని హైకోర్టు ప్రశ్నించింది. జనన ధ్రువపత్రాలు పరిశీలించాలని పోలీసులను ఆదేశించింది.

బండి భగీరథ్‌ను క్రిమినల్ అని బాధితురాలి తరఫు న్యాయవాది సంబోధించగా.. పిటిషనర్ తరఫు న్యాయవాది తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇరువురి మధ్య వాగ్వాదంతో న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నేర నిరూపణ అయ్యేవరకు క్రిమినల్ అనకూడదని హైకోర్టు స్పష్టం చేసింది. న్యాయవాదులకు సంయమనం లేకపోతే పిటిషన్‌ను మరో బెంచ్‌కు మార్చుకోవచ్చని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. న్యాయవాదులు సంయమనంతో వ్యవహరించాలని సూచించారు.

## ఢిల్లీలో వారానికి 2 రోజులు వర్క్‌ఫ్రమ్ హోమ్

**ఢిల్లీ (తెలంగాణ వాణి)**



పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ఇంధన పొదుపు పాటించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులకు వారానికి రెండు రోజుల వర్క్‌ఫ్రమ్ హోమ్ ప్రకటించింది. దీంతో పాటు ప్రభుత్వ విభాగాల్లో ఇంధన వినియోగాన్ని తగ్గించేలా 'నో వెహికల్ డే', ఆన్‌లైన్ సమావేశాల వంటి చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఢిల్లీ సీఎం రేఖా గుప్తా గురువారం మీడియా సమావేశంలో తెలిపారు. ఈ మార్పులు శుక్రవారం నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. మోదీ పొదుపు మంత్రం వేళ.. ఇప్పటికే సీఎం రేఖా గుప్తా తన కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను నాలుగుకు తగ్గించుకున్నారు. అందులో రెండు విద్యుత్ వాహనాలే.

## వ్యవసాయ అవసరాలకే చెరువు మట్టి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, మే 14 (తెలంగాణ వాణి)**
వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువులలోని సారవంతమైన చెరువు మట్టిని తమ వ్యవసాయ భూములకు తరలించేందుకు ఆసక్తి గల రైతులు రేపటి నుంచి సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. నీరు లేని చెరువుల నుంచి చెరువు మట్టిని వ్యవసాయ భూములకు తరలించుకోవడానికి అనుమతులు మంజూరు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులో రైతు వివరాలు, భూమి విస్తీర్ణం, పీపీబీ వివరాలు, రవాణా వాహనం వివరాలు, వాహన నంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. సంబంధిత తహసీల్దార్ దరఖాస్తులను పరిశీలించి అనుమతులు జారీ చేస్తారని, అనంతరం రైతులు చెరువుల నుంచి చెరువు మట్టిని తరలించుకోవచ్చని కలెక్టర్ వివరించారు. రైతులకు ఈ సారవంతమైన చెరువు మట్టిని పూర్తిగా ఉచితంగా అందజేస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ చెరువు మట్టిని కేవలం వ్యవసాయ అవసరాలకు వినియోగించాలని స్పష్టం చేశారు. చెరువు మట్టిని ఇతర అవసరాలకు మళ్లించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధించి, కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జాప్యం చేయవద్దు

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





**నిర్మల్, మే 14 (తెలంగాణ వాణి)**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆలస్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కలెక్టర్, మండలాల వారిగా అనుమతులు లభించిన ఇండ్లు, ప్రారంభించిన నిర్మాణాలు, అటవీ నిబంధనల వల్ల ఆగిన ఇండ్లు, తదితర అంశాలు సమీక్షించారు. తమ పరిధిలో ఉన్న అటవీ అంశాల పరిష్కారానికి అటవీ అధికారులు కృషి చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి దరఖాస్తులు పరిశీలించి, అర్హత ఉన్న దరఖాస్తులను పై దశకు పంపించాలని అన్నారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురవుతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి, ఇండ్ల నిర్మాణాలు వెంట వెంటనే పూర్తి చేసేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, ఖానాపూర్ ఫారెస్ట్ డివిజనల్ అధికారి రేవంత్ చంద్ర, హౌసింగ్, ఫారెస్ట్ అధికారులు, ఎంపీడీవో లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి,మే 14 (తెలంగాణ వాణి)**
జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కొత్తపల్లి, కాటారం వ్యవసాయ మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాప్యం లేకుండా దాన్యం కొనుగోలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల వద్ద తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. రవాణా సమస్య ఉంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. రోజుకు రెండు లారీలు కొనుగోలు కేంద్రాలకు పంపాలని ఆదేశించారు. కచ్చితమైన రిజిస్టర్లు ఏర్పాటు చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. అక్కడి నుండి మలహార్ మండలం కొండంపేట, కొయ్యూరు లోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని శుభ్రపరచాలని తాలు, రాళ్లు ,మట్టి గుల్లలు లేని నాణ్యమైన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు రైతుల సహకరించాలన్నారు. ప్యాడి క్లీనింగ్ పరికరాలు అందుబాటులో లేకపోతే మరొక చోట నుంచి తెప్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంత కుమారి, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న కొనుగోలులో కేంద్ర అసమర్థత వల్ల తెలంగాణ రైతులకు నష్టం..

- చల్‌గల్‌లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్న....
- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్...



**రాయికల్: మే 14(తెలంగాణ వాణి):**
రాయికల్ పట్టణంలో ప్రెస్ క్లబ్ లో గురు వారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రెస్ మీట్ నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ జగిత్యాల అభివృద్ధికి రాజకీయాలతో ముడి పెట్టకండి అని విద్యార్థుల చదువులతో రాజకీయ లబ్ధి పొందవద్దు,ఎన్నికల వరకే రాజకీయం అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని,జగిత్యాల మండలం చల్గల్ కేంద్రీయ విద్యాలయానికి స్థలం విషయంలో ఎంపీ ఇరిగేషన్ శాఖ మంత్రితో వారికున్న సత్సంబంధాలతో మాట్లాడవచ్చు విద్యార్థుల చదువు ముఖ్యం అని గతంలో చల్గల్ వాలంతరీ కేంద్రం రైతుల కోసం ఏర్పాటు చేసింది.చల్గల్ లో ఎంపీ అరవింద్ కి మద్దతుగా ఉన్న రైతులే అక్కడ కేంద్రీయ విద్యాలయం వద్దని నిరసన చేశారు.చల్గల్ లో విద్యా సంస్థల ఏర్పాటుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్న అని అన్నారు.జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సైతం చలిగల్ లో విద్యాసంస్థల ఏర్పాటుకు పూర్తి సానుకూలంగా ఉన్నారని,కేంద్రీయ విద్యాలయం విషయంలో ఎంపీ అరవింద్ నన్ను కావాలని దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని,ఎంపీ అరవింద్ తో కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రులు జెవెల్ ఓరం,దుర్గా దాస్ లను కలిసి బోర్నపల్లి జగన్నాథ్ పూర్ బ్రిడ్జి మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేయగా ఇప్పటివరకు సమాధానం లేదు అని అన్నారు.చలిగల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్,కేంద్రీయ విద్యాలయం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు నా వంతుగా ప్రయత్నం చేస్తున్న ఇరిగేషన్ శాఖ మంత్రి త్వరలో స్థలం కేటాయిస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం వరి మొక్కజొన్న లకు మద్దతు ధర గొప్పగా ప్రకటించిన చేతల్లో మాత్రం రైతులకు మద్దతు లేదు.మొక్కజొన్న కొనుగోలుతో ప్రతి క్వింటాలకు వెయ్యి రూపాయలు రాష్ట్రం నష్టాన్ని భరిస్తుంది.మొక్కజొన్న వరి కొనుగోలు తో మార్క్ ఫెడ్ సివిల్ సప్లై కార్పొరేషన్ లు నష్టాల్లో ఉన్నాయి.గత ఏడాది రాయికల్ లో 2266 మెట్రిక్ టన్నులు 839 మంది రైతుల వద్ద కొంటే నేడు ఇప్పటి వరకు 4290 మెట్రిక్ టన్నులను 1170మంది రైతుల వద్ద కొన్నాం.కేంద్రం ప్రభుత్వ సన్నిహిత రాష్ట్రాలు మధ్యప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో సైతం కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు చేయడం లేదని,కేంద్ర ప్రభుత్వ ఆసమర్ధ వైఖరి వల్ల రైతులు,తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా నష్టపోతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి పాక్స్ చైర్మన్ ధీటి రాజి రెడ్డి,ఏనుగు మల్లారెడ్డి,గన్నె రాజీ రెడ్డి, కోల శ్రీనివాస్,రవీందర్ రావు,బెజ్జంకి మోహన్, సురేందర్ నాయక్,సింగం రమేష్,గంగాధర్,మ్రరిపెల్లి శ్రీనివాస్, తలారి రాజేష్,వేణు,రాజేష్,ఇర్ఫాన్,మురళి, రాకేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎంజే జ్యువెలరీ షాపులో దోపిడీ సుభోద్ గ్యాంగ్ పనే

- పీఎంజే జ్యువెలరీ దోపిడీ కేసు ఛేదించిన కరీంనగర్ పోలీసులు
- ప్రధాన సూత్రధారి బీహార్ జైలులో ఉన్న 'గోల్డెన్ థీఫ్'
- వివరాలు వెల్లడించిన సీపీ గౌస్ ఆలం




**కరీంనగర్ మే 14 (తెలంగాణ వాణి )**
నగరంలోని పీఎంజే జ్యువెలరీ షాపులో జరిగిన భారీ దోపిడీ కేసును కరీంనగర్ పోలీసులు ఛేదించారు. ఈ నేరానికి పాల్పడిన కరుడుగట్టిన అంతర్రాష్ట్ర దోపిడీ ముఠాకు చెందిన ముగ్గురు సభ్యులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి నగదు, మొబైల్ ఫోన్లు, నకిలీ ఆధార్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ గౌస్ ఆలం వివరాలను వెల్లడించారు. ఘటన నేపథ్యం.. ఈ నెల 3వ తేదీన కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పీఎంజే జ్యువెలరీ షాపులోకి చొరబడిన దుండగులు ఆయుధాలతో సిబ్బందిని బెదిరించి, సుమారు రూ. 82,02,000 విలువైన 161.4 తులాల బంగారు ఆభరణాలు, 112 క్యారెట్ల వజ్రాభరణాలను దోచుకెళ్లారు. ఈ క్రమంలో ప్రతిఘటించిన నలుగురు సిబ్బందిపై కాల్పులు జరిపి గాయపరిచారు. జైలు నుంచే స్కెచ్..ప్రస్తుతం బీహార్ జైలులో ఉన్న అంతర్రాష్ట్ర గ్యాంగ్ హ్యాండ్లర్, "ది గోల్డెన్ థీఫ్"గా పేరొందిన సుభోద్ సింగ్ ఈ దోపిడీకి మాస్టర్ ప్లాన్ వేశాడు. అతని ఆదేశాల మేరకు రఘునాథ్ కర్మాకర్ బృందం రెండు నెలల క్రితమే తెలంగాణకు వచ్చి ఖమ్మం, సిద్ధిపేట, పెద్దపల్లి,




కరీంనగర్‌లలో రెక్కీ నిర్వహించింది. పశ్చిమ బెంగాల్ సరిహద్దులో మెహతాబ్ ఖాన్ వద్ద నకిలీ సిమ్ కార్డులు కొనుగోలు చేసి, తప్పుడు పేర్లతో లాడ్జిలలో బస చేశారు. మహారాష్ట్రలోని చంద్రపూర్ సమీపంలో తుపాకులు సేకరించి దోపిడీకి పాల్పడ్డారు. అరెస్టయిన వారు. సాంకేతిక నిఘా ఆధారంగా ప్రత్యేక బృందాలు వెలిచాల ఎక్స్ రోడ్డు వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నాయి. అరెస్టయిన వారిలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జగీరా సింగ్, బీహార్‌కు చెందిన రావిష్ కుమార్ అలియాస్ ప్రద్యుమన్, సిమ్ కార్డులు సరఫరా చేసిన మెహతాబ్ ఖాన్ ఉన్నారు. జగీరా సింగ్‌పై 7 కేసులు, రావిష్ కుమార్‌పై 15 కేసులు వివిధ రాష్ట్రాల్లో నమోదై ఉన్నాయి. ఈ కేసులో ఇంకా 10 మంది నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం ఐదు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. పోలీసుల జాగ్రత్తలు.. వ్యాపార సంస్థలు, బ్యాంకులు, జ్యువెలరీ షాపులు నాణ్యమైన సీసీటీవీ కెమెరాలు, పానిక్ బటన్లు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు. లాడ్జ్ యజమానులు సరైన గుర్తింపు కార్డులు లేకుండా గదులు ఇవ్వకూడదని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పాల్గొన్నవారు.ఈ కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న పోలీస్ అధికారులను, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## వివాహ వేడుకకు వచ్చి వెళ్తుండగా ఘోర ప్రమాదం

**జాతీయ రహదారిపై గుల్బర్గా వ్యక్తి దుర్మరణం**



**జహీరాబాద్/కోహిర్: మే14 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
హైదరాబాద్‌లో బంధువుల వివాహ వేడుకకు హాజరై తిరిగి వస్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్ణాటకకు చెందిన ఓ వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషాద ఘటన గురువారం మే 14, 2026 ఉదయం జహీరాబాద్ పరిధిలోని జాతీయ రహదారి 65 పై చోటుచేసుకుంది.కోహిర్ ఎస్సై టి. నరేష్ తెలిపిన వివరాల ప్రకారం... కర్ణాటక రాష్ట్రం గుల్బర్గాకు చెందిన సయ్యద్ సర్దార్, అతని భార్య సబీహా (30), పిల్లలతో కలిసి నాలుగు రోజుల క్రితం హైదరాబాద్‌లో ఉన్న తమ బంధువుల పెళ్లికి వచ్చారు. మే 13 సాయంత్రం వివాహ రిసెప్షన్ ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. భార్యాపిల్లలను ఇతర వాహనంలో పంపిన సర్దార్ కెఎ 32 ఎచ్ఎల్ 0274 నెంబర్ గల తన బైక్ పై ఒంటరిగా బయలుదేరాడు.మే 14 (గురువారం) ఉదయం 5:40 గంటల సమయంలో జహీరాబాద్ వైపు వస్తుండగా, దిగువాల్ గ్రామ శివారులోని పిరమిల్ కంపెనీ ఎదురుగా జాతీయ రహదారిపై సర్దార్ బైక్‌ను ఒక గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర రక్తగాయాలైన సర్దార్ రోడ్డుపైనే అక్కడికక్కడే మృతి చెందాడు.భర్త మృతిపై భార్య సబీహా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోహిర్ ఎస్సై కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమై, ఆగకుండా వెళ్ళిపోయిన గుర్తు తెలియని వాహనాన్ని గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




## రైతన్నను రోడ్డున పడేసిన కాంగ్రెస్ పాలన..!

- ధాన్యం కొనుగోళ్లలో జాప్యం.. క్వింటాకు 5-8కిలోల తరుగు..
- అన్నదాతపై బహిరంగ దోపిడీ!!
- ప్రకృతి ఒకవైపు.. ప్రభుత్వ నిర్లక్ష్యం మరోవైపు..!
- బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న

**ములుగు,మే14(తెలంగాణ వాణి):**
ములుగు జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న దయనీయ పరిస్థితులపై బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రజా ప్రభుత్వం"పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో రైతన్నకు కష్టాలు,కన్నీళ్లు,నష్టాలే మిగిలాయని మండిపడ్డారు. గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం రాశులతో రోజుల తరబడి రైతులు పడిగాపులు కాస్తున్నా, కొనుగోళ్లలో తీవ్ర జాప్యం కొనసాగుతోందన్నారు.క్వింటాకు 5నుంచి 8కిలోల వరకు తరుగు పేరుతో రైతుల రక్తం చెమటల పంటను దోచుకుంటున్నారని ఇది రైతుపై జరుగుతున్న ఘోర అన్యాయమని భూక్య జంపన్న ధ్వజమెత్తారు. ఒకవైపు అకాల వర్షాలతో ధాన్యం తడిసి నాణ్యత కోల్పోతుండగా,మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో సరైన రక్షణ చర్యలు లేక రైతు పూర్తిగా నష్టపోతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకృతి విపత్తుతో విలవిలలాడుతున్న రైతన్నను ఆదుకోవాల్సిన ప్రభుత్వం,చేతులెత్తేసి చూస్తోందని విమర్శించారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా గిట్టుబాటు ధర,వేగవంతమైన కొనుగోళ్లు,కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలతో రైతును గౌరవించిందని గుర్తు చేశారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుకు రక్షణ లేదు, ధాన్యానికి భరోసా లేదు,కొనుగోలు కేంద్రాల్లో న్యాయం లేదని తీవ్రంగా విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో జాప్యాన్ని తొలగించి,తరుగు దోపిడీని అరికట్టి,వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని భూక్య జంపన్న డిమాండ్ చేశారు. రైతన్నను ఇబ్బందులకు గురిచేస్తే బీఆర్ఎస్ పార్టీ రైతుల తరఫున పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ ఉమా హారతి

**నారాయణఖేడ్ మే 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నారాయణఖేడ్ నియోజకవర్గం సంజీవన్‌రావుపేట్‌లో ప్రభుత్వం వడ్ల కొనుగోలు చేస్తున్న సందర్భంగా కొనుగోలు కేంద్రాన్ని సబ్ కలెక్టర్ ఉమా హారతి ఆకస్మికంగా తనిఖీ చేసి, పారదర్శకంగా రైతుల నుంచి వడ్ల కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్ర యాజమానులకు సూచించారు. అనంతరం సంజీవన్ రావ్ పేట్ లోని రైస్ మిల్లును తనిఖీ చేసి బియ్యాన్ని పక్క దారి పట్టకుండా చూడాలని రైస్ మిల్ యజమాని సాయి రెడ్డి కి సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకట్ రెడ్డి ఎస్సై, శ్రీశైలం ఆర్ఐ మాధవరెడ్డి జిపిఓ ఫరీద్‌అధికారులు గ్రామ పెద్దలు రైతులు తదితరులు ఉన్నారు.

## తెల్లాపూర్ - కొల్లూరు ప్రాంత పదవ తరగతి విద్యార్థులకు ఉచిత రోబోటిక్స్ శిక్షణ

**తెల్లాపూర్ మే 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో తెల్లాపూర్, కొల్లూరు ప్రాంతాలకు చెందిన పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల కోసం ఉచిత రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రాక్టికల్ ఇంగ్లీష్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం మే 17, 2026 నుంచి మే 22, 2026 వరకు కొనసాగనుంది. ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నారు. విద్యార్థులకు రోబోటిక్స్, ఏఐ లిటరసీ, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాల్లో ప్రాక్టికల్ శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణకు పరిమిత సీట్లు మాత్రమే ఉండటంతో ముందుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గల విద్యార్థులు వెంటనే నమోదు చేసుకోవాలని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 8143109132, 8074888591 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. అడ్మిషన్లు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 11:30 గంటల వరకు కొనసాగనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించి భవిష్యత్తులో మెరుగైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు.

## తడసిన ధాన్యం చివరి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు.



**కోరుట్ల:మే 14 (తెలంగాణ వాణి)**
నియోజక వర్గంలో బుధవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.గురువా రం కోరుట్ల నియోజకవర్గం పరిధిలోని మెట్పల్లి మండలం విట్టంపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి బుధవారం అర్థ రాత్రి కురిసిన వర్షానికి తడిసి న ధాన్యాన్ని వెంటనే కొనుగో లు చేసి రైస్ మిల్లులకు తర లించాలని అధికారులను ఆదేశించారు.ఈ మేరకు టెలిఫోన్ లో సంబంధిత అధికారులతో కృష్ణారావు మాట్లాడారు.వెంటనే ధాన్యం కొనుగోలుకు తక్షణం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, స్థానిక సర్పంచ్ శ్రీమతి, చిరంజీవి,గ్రామ పంచాయతీకి చెందిన వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ,వీడీసీ సభ్యులు తదితరులు ఉన్నారు

## స్టూడియో 9 బ్యూటీ అకాడమి ప్రారంభోత్సవం

**పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి వైస్ ప్రెసిడెంట్ కూన శ్రీనివాస్ గౌడ్**



**కుత్బుల్లాపూర్, మే 14 (తెలంగాణ వాణి)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహదేవపురం డివిజన్ పరిధిలో సాయిబాబా టెంపుల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన స్టూడియో 9 బ్యూటీ లాంజ్ అకాడమీ ప్రారంభోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ షాప్ యజమాన్యానికి ముందుగా శుభాకాంక్షలు అభినందనలు తెలియపరుస్తూ, వారి బ్యూటీ అకాడమీ ప్రజలకు మరింత అధునాతన సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షాప్ యజమాన్యంతో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన బొంగునూరి కిషోర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, మే 14: (తెలంగాణ వాణి)**
దుండిగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డి.పోచంపల్లిలోని బొంగునురి కిషోర్ రెడ్డి కార్యాలయంలో సిఎంఅర్ఎఫ్ చెక్కును, బాధిత కుటుంబ సభ్యులకు, అత్యవసర చికిత్స కొరకు ఆరోగ్య శాఖ మంత్రి దూదిళ్ళ శ్రీధర్ బాబు ద్వారా,(సీఎంఆర్ఎఫ్) ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బౌరంపేట్ గ్రామానికి చెందిన సాయిరెడ్డి, సునీత కు, అందజేశారు.ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స కొరకు ఆర్థికంగా లేకపోవడంతో,బాధిత కుటుంబ సభ్యులు బొంగునురి కిషోర్ రెడ్డి ని ,సంప్రదించగా, స్పందించి, (సిఎంఆర్ఎఫ్) ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు60 వేల రూపాయల చెక్కును ,వైద్య ఖర్చులకు నిమిత్తము అందజేశారు. కార్యక్రమంలో బికేఆర్ ఫౌండేషన్ సభ్యులు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తపాస్‌పల్లిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మహాదేవుని శ్రీనివాస్**



**కొమురవెల్లి మే 18 (తెలంగాణ వాణి)**
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని తపాస్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రుద్రారం దుర్గయ్య ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం పేదల గృహ కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల ద్వారా అనేక కుటుంబాలకు ఆశ్రయం కల్పించడం అభినందనీయం అని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులైన మహిళలకు ప్రభుత్వం గృహప్రవేశాలు నిర్వహించడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గురువన్నపేట సర్పంచ్ బుడిగే జహంగీర్ గౌడ్, పోసాన్ పల్లి సర్పంచ్ జెర్రిపోతుల నర్సింహులు, తపస్ పల్లి సర్పంచ్ పుట్ట కనకరాజు, కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య, మాజీ సర్పంచ్లు చెరుకు రమణా రెడ్డి,సానాది భాస్కర్, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి చంద్రం, జనగాం శ్రీకాంత్, వంగలి నర్సింహులు,సానాది నాగరాజు, యూత్ నాయకులు బుడిగే అశోక్, ఏర్పుల రాజు, మండల కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ బుడిగే బిక్షపతి, యేనిశెట్టి కిరణ్, వివిధ గ్రామాల వార్డు సభ్యులు బొచ్చు కిషన్, ములుగు చంద్రమౌళి, మాచర్ల యాదగిరి, కంకణాల కనకయ్య వివిధ గ్రామాల నాయకులు భాస్కర్,పుల్ల రాయుడు,ఇరి మల్లేశం, బాల్ రెడ్డి, సార్ల కొల్ బాయ్ కనకయ్య, పుట్ట కనకరాజు, రుద్రారం సిద్దులు, ఎల్లం సత్యనారాయణ శ్రావణ్ మరియు చింతల రమేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు చెక్‌పోస్ట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**జూలూరుపాడు,మే 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



మండల కేంద్రంలో నిర్వహించిన వినోభనగర్ గ్రామంలో ఉన్న చెక్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీలు, భద్రతా చర్యలు, రికార్డులను పరిశీలించి, నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అక్రమ రవాణా,అనుమానాస్పద వాహనాలపై కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తాం

- **ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన**
- **ప్రజా దర్బార్ కార్యక్రమానికి హాజరైన 10 గ్రామాల ప్రజలు**
- **రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్క**





**కన్నాయిగూడెం, మే14 (తెలంగాణ వాణి)**
ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్య దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని,గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడానికి స్థానిక గ్రామాలకే జిల్లా యంత్రాంగం కదిలి వస్తుందని, ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని,కన్నాయిగూడెం మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో 10గ్రామాల ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించారని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్క అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ కార్యాలయం మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో తుపాకులగూడెం,లక్ష్మీపురం,రాజన్నపేట గ్రామాల ప్రజల నుంచి,ముప్పనపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో ముప్పనపల్లి, బుట్టాయిగూడెం,ఐలాపురం,చింతగూడెం,సర్వాయి,కంతనపల్లి,ఏటవారు గ్రామాల ప్రజల నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలో 20లక్షల అంచనా విలువతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, సి ఆర్ ఆర్ – ప్లెయిన్ నిధులతో 60లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు,డ్రెయిన్స్ లను,ముప్పనపల్లి గ్రామంలో బోరుగూడెం నుండి ఎస్టికాలనీ వరకు ఎస్టి ఎస్ డి ఎఫ్ 145లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు, సి ఆర్ ఆర్ – ప్లెయిన్ నిధులతో 115 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లు, డ్రెయిన్స్ లను మంత్రి అనసూయ సీతక్క,ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి ప్రారంభించి,నూతన అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజల సమస్యలను వారి చెంతనే పరిష్కరించాలనే లక్ష్యంతో కన్నాయిగూడెం మండలంలో రెండు ప్రధాన కేంద్రాల్లో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ముప్పనపల్లి,దేవాదుల లక్ష్మీపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా 10 గ్రామాల సర్పంచ్ లు ఆయా గ్రామాలకు కావలసిన అభివృద్ధి పనులు స్థానిక సమస్యలను వివరించడం జరిగిందని,గ్రామస్తుల నుంచి నేరుగా వారి సమస్యలను తెలుసుకుంటూ దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడం కోసం జిల్లా కేంద్రానికి దూరంగా,వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కన్నాయిగూడెం మండల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బంది లేకుండా అధికారులే నేరుగా గ్రామాలకు తరలివచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. స్థానిక సర్పంచులు, ప్రజల నుంచి నేరుగా గ్రీవెన్స్ స్వీకరించి, సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కార మార్గాలను సూచించడం జరుగుతుందని, ఇతర సమస్యలు, సాంకేతిక ఇబ్బందులు ఉన్న సమస్యలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జోడెద్దుల వలె కలిసి పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణను సమర్థవంతంగా అమలు చేయాలి

- **ప్రతి ఒక్క అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం**
- **ఓటరు జాబితా పారదర్శకంగా, కచ్చితత్వంగా రూపొందించాలి**
- **కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్**




**ములుగు,మే14 (తెలంగాణ వాణి):**
ఓటరు జాబితా ప్రత్యేక సవరణను సమర్థవంతంగా అమలు చేయాలని,ప్రతి ఒక్క అర్హుడికి ఓటు హక్కు కల్పించాలని, ఓటరు జాబితా పారదర్శకంగా కచ్చితత్వంగా రూపొందించాలని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్నారు. గురువారం భారత ఎన్నికల సంఘం కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, న్యూఢిల్లీ కార్యాలయం నుండి,ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణపై శిక్షణ కార్యక్రమంపై అన్ని రాష్ట్రాల చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్స్, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలను నవీకరించేందుకు 16రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 3వ దశను అమలు చేస్తున్నట్లు భారత ఎన్నికల సంఘం 2026 మే 14న ప్రకటించిందని తెలిపారు 2026 మే 30 నుండి అక్టోబర్ 14 వరకు, 3.94 లక్షలకు పైగా బూత్ స్థాయి అధికారులు సుమారు 36.73 కోట్ల మంది ఓటర్ల ఇంటింటి ధ్రువీకరించనున్నట్లు పేర్కొన్నారు.దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ఓటరు జాబితాలను శుద్ధి చేసి ఖచ్చితత్వాన్ని పెంపొందించడం లక్ష్యంగా భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ బి రివిజన్ పై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ,కొత్త ఓటర్ల నమోదు, మరణించిన ఓటర్ల తొలగింపు,ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి పేర్ల తొలగింపు, ఒకే వ్యక్తి పేరు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదై ఉంటే వాటి గుర్తింపు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించడం జరిగిందన్నారు.అధికారులు గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించేందుకు బూత్ లెవెల్ ఆఫీసర్స్ కు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# రైతులను గోసపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

- **సకాలంలో లారీలు పంపి వడ్లు కొనుగోలు చేయాలి**
- **మార్కెట్లలో సరిపడా ప్యాడి క్లీనర్లు రైతులకు అందుబాటులో ఉంచాలి**
- **సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపెల్లి సత్తిరెడ్డి**



**కొమురవెల్లి మే 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
రైతుల వద్ద నుండి వడ్లు కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తి నట్లుగా వ్యవహరిస్తూ రైతులను గోసపెడుతున్నదని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి విమర్శించారు. గురువారం రోజున సిపిఎం పార్టీ అయినాపూర్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అయినా పూర్ మార్కెట్ ను సందర్శించి రైతులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దగ్గర పడుతున్న కొద్ది రైతులలో భయాందోళనలు మొదలైనయని కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రైతుల నుండి 20 శాతం వడ్లను కూడా కొనుగోలు చేయకుండా కల్లబొల్లి మాటలు చెబుతూ రైతులను మోసం చేస్తుందని మార్కెట్లో ఏ గ్రేడ్ వడ్లను కూడా కామన్ క్రింద కొనుగోలు చేస్తూ క్వింటాల్ వడ్లకు 20 రూపాయలు తక్కువ చేసి కుంటున్నారని అయినా రైస్ మిల్లర్లు అనేక కొర్రీలు పెడుతూ అదనంగా రైతుల నుండి వడ్లు కట్ చేస్తున్నారని దీనితో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు స్పందించి వడ్లు నాణ్యతను బట్టి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సకాలంలో లారీలు మార్కెట్లకు పంపడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని కనీసం రోజుకు ఒక లారీ కూడా రాకపోవడం వలన వడ్లు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయని ఆయన అన్నారు. మార్కెట్లో ప్యాడి క్లీనర్లు సరిపోను లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఖరాబైన వాటికి కనీసం మరమ్మతులు చేయించడంలో అధికారుల అలసత్వం కండ్లకు కట్టినట్టు కనబడుతున్నదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్ల కొనుగోలు వేగవంతం చేసి వర్షాకాలం ప్రారంభం కాకముందే వడ్లు మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తాడూరి రవీందర్, మండల నాయకులు ఉల్లంపల్లి సాయిలు, తేలు ఇస్తారి, సున్నం యాదగిరి, మ్యకల మల్లేశం, కానుగుల రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిరంజనుడిది ఆర్భాటాలు మేఘారెడ్డివి

- **ఆనాటి ప్రభుత్వ నిధులకు మంగళహారతులు పడుతున్న మంత్రి, ఎమ్మెల్యే**
- **వాకిటి.శ్రీధర్ జిల్లా అధికార ప్రతినిధి**



**వనపర్తి , మే 14, (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వనపర్తి నియోజకవర్గంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన అపారమైన మేధస్సుతో అవసరమైన శాశ్వత పథకాలకోసం నిధులు సాధించి పూర్తి చేశారు. ఎంతో ఆర్భాటంగా మంత్రి, ఎమ్మెల్యే గురువారం ప్రారంభించిన డిజిటల్ జిల్లా గ్రంథాలయం నిరంజన్ రెడ్డి సాధించిన విషయం గుర్తెరగాలని వాకిటి.శ్రీధర్ అన్నారు. ఏ లక్ష్యంతో కోట్ల రూపాయలతో నిర్మించిన మార్కెట్ సముదాయాన్ని ఆ లక్ష్యసాధనకు అసమర్థత ఈనాటి ఎమ్మెల్యే ది అని వాకిటి విమర్శించారు. ఎమ్మెల్యేగాఎన్నికైన నాటి నుండి నేటి వరకు ఒక్క కొత్త అభివృద్ధి పథకం తీసుకు రాలేదు కానీ పత్రికా ప్రకటనలలో మాత్రం వేల కోట్ల అంకెల గారడి చేసి ప్రజలను మభ్యపెట్టాలని చేస్తున్నారని దుయ్యబట్టారు. 90 శాతం పూర్తి అయిన రోడ్ల విస్తరణ మిగిలిన 10శాతం పనులు పూర్తి చేయాలని అసమర్థత నేటి పాలకులది అని దుయ్యబట్టారు.ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల విషయములో అరకొర ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు తప్ప ఒక్క కొత్త సంక్షేమ పథకం అమలు కాలేదని ఇచ్చిన 6 గ్యారంటీలు, 11డిక్లరేషన్లు, 420 హామీలు గాలికి వదిలేసింది ప్రభుత్వం అని విమర్శించారు. నిరంజన్ రెడ్డి సాధించిన పథకాలకు ప్రారంభోత్సవాలు చేయడం మాని కొత్త పథకాలు తెచ్చి చూపాలని డిమాండ్ చేశారు.రైతులు ధాన్యం కొనుగోళ్లు లేక పడిగాపులు కాస్తూ ఉంటే రైతులను పాటించుకోకుండా మంది మార్బలాన్ని వేసుకొని హంగామా చేసుకుంటూ కాలం గడుపుతున్న ఎమ్మెల్యేకి ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని వాకిటి.శ్రీధర్ హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన ఇన్‌స్పెక్టర్ మహేందర్

**హసన్ పర్తి మే14 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
హసన్‌పర్తి మండలంలోని మడిపల్లి గ్రామంలో ఉన్న ఐకేపీ సెంటర్‌లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కార్యకలాపాలను ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆకునూరి మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు, సిబ్బందితో మాట్లాడి ధాన్యం కొనుగోలు విధానం, నాణ్యతా తనిఖీలు, రైతులకు సమయానుకూలంగా చెల్లింపులు జరిగే అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. రైతుల సంక్షేమానికి అవసరమైన మద్దతు వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేయాలని ఆయన సూచించారు.కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీయం నారాయణ, సర్పంచ్ బుర్ర రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ చిర్ర సుమలత విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తాళ్లూరి పంచాక్షరయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి తుమ్మల

- ఇరవెండి గ్రామంలో ఆత్మీయ భేటీ
- శాలువాతో సత్కారం, స్థానిక అంశాలపై చర్చ

**బూర్గంపహాడ్ మే 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇరవెండి గ్రామంలో గురువారం ఆత్మీయ వాతావరణంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాజకీయ జీవితంలో నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనం కోసం వచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దర్శనం అనంతరం నేరుగా ఇరవెండి గ్రామానికి చేరుకుని పంచాక్షరయ్య నివాసంలో భేటీ అయ్యారు. తన నివాసానికి విచ్చేసిన మంత్రిని పంచాక్షరయ్య సాదరంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరూ కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించుకుని స్థానిక పరిస్థితులు, ప్రజా సమస్యలు మరియు అభివృద్ధి అంశాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరుపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు పిఏసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, తాళ్లూరి రాధాకృష్ణ, తాళ్లూరి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలలో ప్రథమ సంవత్సరములో ప్రవేశమునకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహణ

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**భద్రాచలం మే 14 (తెలంగాణ వాణి)**



2026-27 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో (Jr.Inter) సీట్ల భర్తీ కొరకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనునట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16 నాడు బాలురకు ఆర్ జె సి దమ్మపేట సీఈసీ గ్రూపు, కిన్నెరసాని డ్యాం సైడ్ సీఈసీ, ఏటి, ఈటి, గుండాల ఎంపీసీ, బైపిసి, సిఇసి, కృష్ణ సాగర్ ఎంపీసీ, బైపిసి, సీఈసీ, హెచ్ఈసి, యు ఆర్ జె సి సింగరేణి ఎంపీసీ, బైపీసీ, తిరుమలాయపాలెం ఎంపీసీ బైపీసీ కోర్సులకు అలాగే ఈ నెల 18న బాలికలకు ఆర్ జె సి భద్రాచలం సీఈసీ, హెచ్ ఇ సి, పిఎస్ టీ టి, ఐ ఎం, సిఎస్, ఏటి, సుదిమళ్ళ ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెఈసి, అంకంపాలెం ఎంపీసీ, బైపీసీ, సిఇసి, హెచ్ఈసి, అన్నపురెడ్డిపల్లి సిఇ సి, హెచ్ ఈ సి, యు ఆర్ జె సి మణుగూరు ఎంపీసీ, బైపీసీ, కొత్తగూడెం ఎంపీసీ ,బైపీసీ, వైరా ఎంపీసీ బైపీసీ, కోర్సులకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. కావున ఆసక్తి గల విద్యార్థినీ విద్యార్థులు ఇటీవలే పదవ తరగతి (2025-26 విద్యా సంవత్సరం) పూర్తయిన అభ్యర్థులు తప్పకుండ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 16-05-2026. న ఉదయం 9.00 గంటలకు బాలురకు మరియు తేది: 18-05-2026 న ఉదయం 9.00 గంటలకు బాలికలకు స్పాట్ కౌన్సెల్లింగ్ గిరిజన గురుకుల పాఠశాల(బాలికలు), భద్రాచలం వద్ద స్పాట్ అడ్మిషన్ ప్రక్రియకు హాజరు కాగలరని కోరుతూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు



**నాగిరెడ్డిపేట మండలం మే 14:(తెలంగాణ వాణి ప్రతినిధి)**

నాగిరెడ్డిపేట మండలంలోని బొల్లారం, మాటూరు గ్రామంలో నూతనంగా ముస్తాబైన ఇందిరమ్మ ఇల్లును గురువారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు గృహప్రవేశం చేశారు . లబ్ధిదారులు చాకలి లక్ష్మి , మహమ్మద్ మహిమద బేగం, భిక్కనూరి సుమిత్ర మాట్లాడుతూ... పేదలకు అండగా నిలుస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు . పేదలకు సంక్షేమ పథకాలను సకాలంలో అందిస్తున్నది కాంగ్రెస్ పార్టీని తెలిపారు . ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా బొల్లారం గ్రామ సర్పంచ్ ప్రభు గౌడ్, మాటూర్ గ్రామ సర్పంచ్ భాగ్య సతీష్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంతరాజు , మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య , గ్రామ వార్డు సభ్యులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న మంత్రి తుమ్మల

- ఆలయ అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ
- పుష్కరాల నాటికి త్వరగతిన పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచనలు

**భద్రాచలం మే 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)**







తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. గురువారం నాడు స్వామి వారి దర్శనానికి వచ్చిన ఆయనకు దేవస్థానం ఈవో దామోదర్ రావు మరియు అర్చక స్వాములు దేవస్థానం సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ముందుగా బలపీఠం వద్ద పూజలు నిర్వహించి, గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మి తాయారు అమ్మ వారిని, ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు స్వామివారి పట్టు వస్త్రాలు మరియు జ్ఞాపికను అందించి స్వామివారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు. స్వామివారి దర్శనం అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి క్షేత్రం దక్షిణ భారతదేశానికి కాకుండా ప్రపంచమంతటికి శ్రీరాముడు అంటే భద్రాద్రిగా ప్రతి ఇంట్లో ప్రతి గ్రామంలో ఆయన గారి కళ్యాణం చేసుకునేటువంటి కలియుగ రాముడు శ్రీ సీతారామచంద్ర స్వామి అని అన్నారు. భద్రాద్రి రాములు గారి సన్నిధిలో 1986 ఎన్టీ రామారావు సీఎంగా ఉన్న సమయంలో భద్రాద్రి క్షేత్రాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని అంతేకాకుండా 1986 మే 14న మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని, ఏ ప్రభుత్వంలో ఉన్న భద్రాచలం పట్టణం కోసం, మన్యం ప్రాంతాల కోసం, దేవస్థానం అభివృద్ధి కోసం కృషి చేశానని అన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో భద్రాచలం లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం పునరుద్ధరణ కార్యక్రమాలు ఈ నెలలో ప్రారంభమవుతాయని, సుమారు 350 కోట్ల రూపాయలు ఈ క్షేత్రం యొక్క అభివృద్ధి కోసం ఆయన చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగిందని, ఈ నెలలోనే అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, పూర్తిగా ఆగమ శాస్త్ర ప్రకారము వేద పండితుల ఆలోచనకు అనుగుణంగా ఈ క్షేత్రం అభివృద్ధి జరగాలని, భద్రాద్రి పుణ్యక్షేత్రం పూర్తిస్థాయిగా అభివృద్ధి శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు. అలాగే భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి పనులతో పాటు పర్ణశాల లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కూడా భక్తులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేయిస్తామని, ఈ నెలలో దేవస్థానం, ఇరిగేషన్, ఆర్ అండ్ బి ముఖ్యమైన అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి దేవస్థానం అభివృద్ధికి సంబంధించిన అన్ని పనులు భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా పనులు ప్రారంభించి పుష్కరాల నాటికి పూర్తి కావాలని అలాగే ప్రసాద్ పథకానికి సంబంధించిన పనులు పుష్కరాల పనులకు ఆటంకం కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం సోడా చైర్మన్ పువ్వాడ దుర్గాప్రసాద్, సర్పంచ్ పూణెం కృష్ణ భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, అర్చకస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## బండి భగీరథ్ ను తక్షణమే అరెస్టు చేయాలి

- కేంద్ర మంత్రి పదవి నుండి బండి సంజయ్‌ని తక్షణమే బర్తరఫ్ చేయాలి.
- పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం.

**హనుమకొండ మే 14 తెలంగాణ వాణి (కాకతీయ యూనివర్సిటీ)**




ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు బండి భగీరథ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కో- కన్వీనర్ పి.అనూష, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి బోయినపల్లి అజయ్ లు మాట్లాడుతూ మైనర్ బాలికను మానసికంగా బెదిరించి, అత్యాచారానికి పాల్పడి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫోక్సో కేస్ నమోదైన బండి భగీరథ్ ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, కొడుకుని కాపాడుకోవడానికి బాధిత కుటుంబాన్ని బెదిరిస్తూ, తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని మంత్రి పదవి నుండి తక్షణమే బర్తరఫ్ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మే 8 వ తారీకున బండి భగీరథ్ పై పోక్సో కేసు నమోదై ఆరు రోజులు గడుస్తున్నప్పటికీ నేటికీ అరెస్టు చేయడంలో సంబంధిత పోలీస్ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నదని ప్రశ్నించారు. దేశంలోని చట్టాలు, న్యాయాలు పేదోడికి మాత్రమే వర్తిస్తున్నాయని, డబ్బున్నోడికి మాత్రం చుట్టంగా మారుతున్నాయనడానికి బండి భగీరథ్ ఘటనే నిదర్శనం అని తీవ్రంగా ఆక్షేపించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీకి మహిళల రక్షణ పట్ల, భేటీ పడావో పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే బండి సంజయ్ ని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనాన్ని వీడి మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని, వారికి బండి సంజయ్ కుటుంబం నుండి రక్షణ కల్పించాలని కోరారు. మైనర్ బాలిక కుటుంబంతో సంబంధం లేకుండా ఆమె ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ, ఆమె వ్యక్తిగత,కుటుంబ పరువు ప్రతిష్టలను బజారుకీడుస్తున్న వారిపైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మైనర్ బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోషల్ మీడియా వేదికగా, ప్రత్యక్ష ఆందోళనలు చేస్తున్న వారిని అక్రమంగా అరెస్టులు చేస్తూ, బెదిరింపులకు పాల్పడటం చాలా దుర్మార్గం అన్నారు. మైనర్ బాలిక కుటుంబం పై బండి భగీరథ్ కుట్రపూరితంగా పెట్టిన అక్రమ కేసును వెంటనే కొట్టివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పి.డి.ఎస్.యు. మరియు ఇతర విద్యార్థి, ప్రజా సంఘాల ను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బి.బాలకృష్ణ, జిల్లా నాయకులు హర్షిత, లోకేష్, దామోదర్, నాగరాజు, గణేష్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఆడబిడ్డకి అండుబాటులో ఉంటా - కౌడగాని రాజేష్

**ఇచ్చిన హామీని నెరవేరుస్తున్న లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్**

**కమలాపూర్ తెలంగాణ వాణి ప్రతినిధి ( మే 14 )**

లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ కౌడగాని రాజేష్ ఓ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో ఏ మహిళ వివాహం జరిగిన ఐదు వేల రూపాయలు తన వంతుగా ఆర్థిక సహాయం చేస్తానని ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీని ఇప్పటికీ నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన చెరిపెల్లి చంద్రమౌళి వనిత ల కూతురు అయిన అభిలాష వివాహనికి తాను ఐదు వెయ్యిల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీపూర్ సర్పంచ్ కౌడగాని రాజేష్ మాట్లాడుతూ ఆడబిడ్డ ఏ ఇంటికి భారం కాదని నేరెళ్ల గ్రామంలో ఏ ఒక్క వ్యక్తికి కష్టమొచ్చినా తాను ముందు ఉంటానని గ్రామ అభివృద్ధి, గ్రామ ప్రజల సంక్షేమమే తనకు ముఖ్యమని ఆయన అన్నారు. కొంతమంది ఎలక్షన్ సమయంలో హామీలు ఇచ్చి మర్చిపోతారని తాను మాత్రం ఎలక్షన్ సమయంలో గ్రామానికి గ్రామ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని గుర్తుంచుకొని నెరవేరుస్తారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ వివాహానికి హాజరై మాట్లాడుతూ లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ కౌడగాని రాజేష్ చేస్తున్న మంచి పనులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు కమలాపూర్ మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## విద్యార్థుల నిర్ణయాలే విజయ సోపానాలు

- విద్యార్థులు దూరవాణి పక్కకు పెట్టి పుస్తకములకు దగ్గర కావాలి
- చౌటుప్పల్ పుర చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్, మే 14(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**



విద్యార్థి దశలో తీసుకునే సరైన నిర్ణయాలు ప్రణాళికాబద్ధమైన కృషి వారి భవిష్యత్తును నిర్ణయిస్తాయని పుర చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. పుర పరిధి తంగడపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధీరావత్ భార్గవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదిగితే తొలుత గురువులు సంతోషపడతారని అన్నారు. తల్లిదండ్రుల పట్ల సంస్కారంతో నడవాలన్నారు. విద్యార్థులు దూరవాణి పక్కకు పెట్టి, పుస్తకములకు దగ్గర కావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ బడులు బలోపేతం చేసే దిశగా ప్రయాణించాలన్నారు. అనంతరం పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యా కుసుమాలు మనస్విని, మాధురి, శైలి, పునిత్, సహానా, స్నేహ, హన్సిక లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్లు ఆలే శ్రీలత చిరంజీవి, గడ్డం ఇందిర రాజారత్నం, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఉదరి పద్మ, ఎం వి చారి, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, అంతటి వెంకటేశం సరళ, నీరజ,లింగయ్య, ప్రతిమ మంగమ్మ, మహేశ్వరి,రమాదేవి యాదయ్య, శ్వేత, పద్మవతి, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కార్పొరేట్ టీచర్లపై అడ్మిషన్ల టార్గెట్ల వేధింపులు తక్షణమే ఆపాలి

**ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్.**

**హుస్నాబాద్ మే 14 (తెలంగాణ వాణి ఆర్ సి)**



సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను బోధనకు బదులుగా అడ్మిషన్లు తెచ్చే పనిలో నెట్టడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయం. ఇటీవల వెలుగులోకి వచ్చిన సంఘటనల ప్రకారం, ప్రైవేట్ టీచర్లకు అడ్మిషన్ టార్గెట్లు విధించి, అవి పూర్తి చేయకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామని, జీతాలు తగ్గిస్తామనియాజమాన్యాలు బెదిరిస్తున్నారని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజకుమార్ ఆరోపించారు. వారు మాట్లాడుతూ బ్రతుకు బండి లాగాలని తపించే ప్రైవేట్ కార్పొరేట్ టీచర్లపై అడ్మిషన్ల టార్గెట్ల వేధింపులు వెంటనే ఆపాలని అన్నారు. ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం. కానీ, వారిపై ఇలాంటి వాణిజ్య ఒత్తిళ్లు తెచ్చి, బోధనేతర పనులపై దృష్టి మళ్లించడం విద్యా వ్యవస్థను దెబ్బతీస్తోంది. ఈ విధమైన ఒత్తిళ్లు ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని తగ్గించడమే కాకుండా, వారి వృత్తి గౌరవాన్ని కూడా దెబ్బతీస్తున్నట్టే లెక్క అడ్మిషన్ల కోసం టీచర్లను మార్కెటింగ్ ప్రతినిధులుగా ఉపయోగించడం పూర్తిగా అనైతికం. విద్యాసంస్థలు లాభాపేక్షతో కాకుండా, విద్యా ప్రమాణాలను పెంపొందించే దిశగా పని చేయాలి. ఉపాధ్యాయులపై ఇలాంటి ఒత్తిళ్లు కొనసాగితే, విద్యా నాణ్యత మరింత దిగజారే ప్రమాదం ఉందని, ఈ నేపథ్యంలో, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యా లు వెంటనే ఈ వేధింపులను నిలిపివేయాలి. ప్రభుత్వం, సిద్దిపేట జిల్లా కలెక్టర్ మరియు విద్యాశాఖ అధికారులు ఈ విషయం పై అత్యంత వేగంగా స్పందించి, ప్రైవేట్ టీచర్ల హక్కులను కాపాడే విధంగా ప్రయివేటు కార్పొరేట్ స్కూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రయివేటు ఉపాధ్యాయులపై అన్యాయమైన టార్గెట్లను విధిస్తున్న స్కూళ్లను నిషేధిస్తూ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి. అదేవిధంగా, ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల కు ఉద్యోగ భద్రత, కనీస వేతన పిఎఫ్ వంటి హామీ, సముచిత పని పరిస్థితులు కల్పించాల్సిన అవసరం ఉంది. విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడాలని , వారికి అనుకూల వాతావరణం కల్పించడం ద్వారానే నాణ్యమైన విద్య సాధ్యమ వుతుందని జనగాం రాజ్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు.

## ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన సదస్సు



**నాగిరెడ్డిపేట మండలం మే 14:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డి పేట మండలంలోని వెంకంపల్లి గ్రామంలో గురువారం రోజున ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా డి ఎల్ పి ఓ మాట్లాడుతూ.... ప్లాస్టిక్ వాడతాను తగ్గించాలన్నారు . ప్లాస్టిక్ వినియోగం వల్ల చాలా రకాలు వ్యాధులు వస్తున్నాయని తెలియజేశారు . ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ , గ్రామ సర్పంచ్ చిలుకూరు జ్యోతి , ఎంపీఓ , ఉప సర్పంచ్, పాలకవర్గం సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

## పటాన్ చెరు అభివృద్ధికి సంపూర్ణ సహకారం ఇవ్వండి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు మే 14,(తెలంగాణ వాణి రిపోర్టర్):**
పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు.గురువారం సాయంత్రం సంగారెడ్డి కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే, నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి అంశాలపై చర్చించారు. 2025--2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా చేపట్టనున్న పనులకు నిధులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అలాగే అమీన్పూర్ డివిజన్ పరిధిలోని వడకపల్లి కోట అభివృద్ధి పనులపై కూడా చర్చ జరిగింది. హెచ్ఎండీఏ అధికారులతో ఇప్పటికే సంప్రదింపులు జరిపినట్లు పేర్కొన్న ఎమ్మెల్యే, రెవెన్యూ శాఖ తరపున ఎన్ఓసీ జారీ చేయాలని కోరారు. కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రజోపయోగ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## పత్తిపాకలో మెగా పీటీఎం, బడిబాట ర్యాలీ విజయవంతం



**ధర్మారం:మే14 (తెలంగాణ వాణి )**
ధర్మారం మండలం లోని పత్తిపాక ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో గురువారం మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ మరియు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. మెగా పీటీఎం ముఖ్య ఉద్దేశం పిల్లల హాజరు, అభ్యసన స్థాయిలు, పాఠశాల అభివృద్ధిపై చర్చించడమేనని వివరించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా వందశాతం విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ సాధించడమే లక్ష్యమని హెచ్ఎం నూతి మల్లన్న పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన బడిబాట ర్యాలీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు బడికి పోదాం-బతుకులు మార్చుకుందాం అంటూ నినాదాలు చేస్తూ గ్రామ వీధుల్లో తిరిగారు. 5 నుండి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరినీ బడిలో చేర్పించాలని, బడి మానేసిన వారిని తిరిగి పాఠశాలకు రప్పించాలని ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, అనుమల్ల శారద, సిరిపురం సునిల్, వార్డు సభ్యులు రెచవేణి మహేష్, ఎదుల్ల అంజయ్య,మాజీ సర్పంచ్ బద్దం సుజాత, ఏఎన్ ఎం లక్ష్మి, ఆశా కార్యకర్తలు సరిత,జలజ,యువశక్తి యూత్ సభ్యులు ఇలియాస్,ఇర్ఫాన్, కుమార్ యాదవ్, మహేష్ యాదవ్, రాహుల్,తల్లిదండ్రులు బూర్ల తిరుపతి,ఎదుల్ల అనిల్,రవికుమార్,ఆకుల మధూకర్, శ్రీనివాస్,ప్రేమ్ కుమార్, మల్లీశ్వరి, ఎదుల్ల అంజలి, మక్తుమ్ భీ, ఎస్ఎంసీ సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ధాన్యం తరలింపులో వాహనాల సమస్య పరిష్కరించాలి

**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల: మే 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల నియోజకవర్గంలో ధాన్యం తరలింపులో లారీల సమస్య తలెత్తుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి స్థానిక నాయకులు, రైతులు తీసుకురాగా, స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత సివిల్ సప్లై, మార్కెటింగ్ అధికారులకు ఫోన్లో మాట్లాడి జగిత్యాల నియోజకవర్గంలో దాన్యం తరలింపులో లారీలు, వాహనాల సమస్య పరిష్కరించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని, ఎప్పటికప్పుడు ధాన్యం సరఫరా రిపోర్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు.



## వరి ధాన్యం కొనుగోలు..రవాణా.. అన్‌లోడింగ్ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రాజాగౌడ్**

**జగిత్యాల: మే 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అన్నారు. గురువారం కోరుట్ల మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో ఉన్న మూడు రైస్ మిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలిసి రైస్ మిల్లులను సందర్శించి మిల్లులల్లో జరుగుతున్న ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. మూడు మిల్లులలో రెండు పాయింట్ల వద్ద అన్‌లోడింగ్ కొనసాగుతుండగా, నిన్న రాత్రి, ఈరోజు ఉదయం చేరుకున్న 6 నుండి 8 వాహనాలు వేచివున్నట్లు గుర్తించారు. మిల్లులకు చేరుకున్న ప్రతి వాహనాన్ని 15 నుండి 18 గంటల వ్యవధిలో అన్‌లోడ్ చేస్తున్నట్లు మిల్లర్లు, అధికారులు




వివరించారు.ధాన్యం రవాణా మరియు అన్‌లోడింగ్ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత మిల్లర్లకు సూచించారు. రైతులు ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.అనంతరం మాధాపూర్ ఐకేపీ పీపీసీ కేంద్రం మరియు పైడిమడుగు ప్యాక్స్ పీపీసీ కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అక్కడ రైతులతో మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా మరియు వేగవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం జోగిన్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అదేవిధంగా మంజూరు అయినా లబ్ధిదారులు గృహ నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్,డిటి, ఏపిఎం, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిపుణులుగా ఎదిగి, వృత్తిలో రాణించండి

**గీతం విద్యార్థులకు విభాగాధిపతి ప్రొఫెసర్ సంజీవ్ కుమార్ సూచన**

**పటాన్ చెరు. మే 14, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
ఎంపిక చేసుకున్న రంగంలో నిపుణులుగా ఎదిగి, ఆయా వృత్తులలో మేటి వారిగా రాణించాలని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని టెలివిజన్ ప్రసార కోర్సులు, ప్రయోగాత్మక యానిమేషన్, మీడియా నిర్వహణ పద్ధతులు విభాగాధిపతి ప్రొఫెసర్ సంజీవ్ కుమార్ విద్యార్థులకు సూచించారు. పూణేలోని ఎంఐటీ-డబ్ల్యూపీయూ విశ్వవిద్యాలయ సహకారంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో నిర్వహించిన రెండు వారాల 'జాతీయ విద్యా ఇమ్మర్షన్ కార్యక్రమం' గురువారంతో ముగిసింది.
భవిష్యత్ తరానికి చెందిన మీడియా నిపుణులను తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించిన ఈ కార్యక్రమ ముగింపు వేడుకలో డాక్టర్ సంజీవ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం యొక్క నిజమైన విలువ కేవలం విద్యాపరమైన వినిమయంలోనే కాకుండా, పాల్గొనేవారి మధ్య ఉన్న జిజ్ఞాస, సహకారం, పరస్పర సంభాషణ స్ఫూర్తిలో కూడా ఉందని అన్నారు. నూతన ఆవిష్కరణలను, అర్థవంతమైన విద్యాపరమైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే వేదికను కల్పించినందుకు ఆయన ఎంఐటీ వర్సిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ చొరవ రెండు సంస్థల మధ్య మరింత బలమైన సహకారానికి నాంది పలికిందన్నారు.



ఎంఐటీ-డబ్ల్యూపీయూ ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ అను నాయర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో 71 మంది విద్యార్థుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. గీతంతో మరిన్ని సహకార కార్యక్రమాల కోసం తమ సంస్థ ఎదురు చూస్తోందని ఆమె తెలిపారు. విద్యార్థులు ఆయా సెషన్లలో చురుకుగా పాల్గొన్నారని, ముఖ్యంగా ఆచరణాత్మక అభ్యాస అనుభవాలను ఆస్వాదించారని చెప్పారు.
మే 1 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించిన ఈ ఇమ్మర్షన్ కార్యక్రమం, విద్యార్థులకు సమకాలీన మీడియా పద్ధతులు, కమ్యూనికేషన్ వ్యూహాలు, డిజిటల్ స్టోరీటెల్లింగ్, పరిశ్రమ ఆధారిత శిక్షణపై విస్తృతమైన అవగాహనను అందించింది. నిపుణుల ఉపన్యాసాలు, కార్యశాలలు, ముఖాముఖి కార్యక్రమాలు, ఆచరణాత్మక అభ్యాస అనుభవాల ద్వారా, విద్యాపరమైన జ్ఞానానికి, వృత్తిపరమైన మీడియా పరిశ్రమ అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చడమే ఈ లక్ష్యంగా ఇది కొనసాగింది. రెండు విద్యా సంస్థల అధ్యాపకులు, ప్రముఖులు ఈ ఉమ్మడి కృషిని ప్రశంసించారు. సామాజిక బాధ్యత కలిగిన, పరిశ్రమకు సిద్ధంగా ఉన్న మీడియా నిపుణులను తీర్చిదిద్దడంలో అనుభవ పూర్వక అభ్యాసం, వివిధ రంగాల పరి జ్ఞానం, విద్యా భాగ స్వామ్యాల ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు. తమ ప్రతిస్పందనలో విద్యార్థులు ఈ కార్యక్రమం గురించి సానుకూల స్పందనను పంచుకున్నారు. ముఖ్యంగా ప్రయోగాత్మక యానిమేషన్ తరగతులు, మోషన్ గ్రాఫిక్స్ సెషన్లు, ఆడియో ప్రొడక్షన్-సౌండ్ డిజైన్ కార్యశాలలు, అలాగే పీసీఆర్ గదిలో మూడు ప్రాజెక్టులను రూపొందించిన ప్రత్యక్ష అనుభవాన్ని వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన రెండు లఘు వీడియోలను కూడా ప్రదర్శించారు. ఇందులో పాల్గొన్నవారు తమ అభ్యాస అనుభవాలను సమీక్షించుకోవడంతో వీడ్కోలు కార్యక్రమం ముగిసింది. అనంతరం సామూహిక ఛాయాచిత్రాల ( గ్రూపు ఫోటో ) కార్యక్రమం నిర్వహించారు.

# బడిబాట తోనే బంగారు భవిష్యత్తు

**పటాన్ చెరు, మే 14, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని పటాన్ చెరు మండలంలోని ఇంద్రేశం ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ ఎం శ్రీనివాస్ రావు, గ్రామస్తులకు పిలుపు నిచ్చారు. బడిబాట కార్యక్రమం లో భాగంగా ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . ప్రభుత్వ పాఠశాలలు పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు జ్ఞాన దేవాలయాలుగా నిలుస్తున్నాయని, అలాంటి సర్కారు బడులను కాపాడుకోవడం ప్రతి గ్రామస్తుడి సామాజిక బాధ్యత అని కోరారు. ప్రతి చిన్నారి బడిబాట పట్టి విద్యను అభ్యసిస్తేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని, చదువుతోనే జీవితాల్లో వెలుగు నిండుతుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని, గ్రామ పెద్దలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి




అండగా నిలవాలని కోరారు. సర్కారు బడి మనకు గర్వకారణమని ప్రతి విద్యార్థి ని ప్రయివేట్ కు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. విద్యతోనే సమాజానికి నిజమైన అభివృద్ధి జరుగుతుందని అన్నారు. బడి బాట కార్యక్రమాన్ని గ్రామస్థులందరూ విజయవంతం చేసి, ప్రతి చిన్నారి విద్య హక్కును



కాపాడాలని పిలుపు నిచ్చారు. కొంత మంది విద్యార్థుల ను ఈ రోజు స్కూల్లో నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, పలువురు కౌన్సిలర్ల తో పాటు గ్రామస్తులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 16న గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయం రాజ గోపురాల ప్రారంభోత్సవం

- సాలహారం పనులను వేగవంతం చేయండి
- గణేష్ గడ్డ దేవాలయం అభివృద్ధికి కృషి
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఒక కోటి 50 లక్షల రూపాయల సొంత నిధులతో రాజగోపురాల నిర్మాణం

**పటాన్ చెరు, మే 14, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయం ఆవరణలో నిర్మించిన మూడు రాజగోపురాలను ఆగస్టు 16 వ తేదీన ప్రారంభించ బోతున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అదే రోజు ఆలయ శిఖర ప్రతిష్టాపన సైతం నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పాలక వర్గం, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఆలయ అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి



నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజ గోపురాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఒక కోటి 50 లక్షల రూపాయల సొంత నిధులతో వీటిని నిర్మించినట్లు తెలిపారు. ఆలయంలో నిర్మిస్తున్న సాలహారం పనులు మందకొడిగా కొనసాగడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల్లో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయ పురోహితులు, పాలకవర్గం సూచనలతో ప్రారంభోత్సవ తేదీని నిర్ణయించినట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివృద్ధి



చేస్తున్నామని తెలిపారు. ఆలయానికి అదనపు ఆదాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీలు గాయత్రి పాండు, శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణ యాదవ్, నరసింహారెడ్డి, వెంకన్న, స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, ఆలయ కమిటీ డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠ శాలలు

- ప్రభుత్వ పాఠశాలలోనే
- సుశిక్షితులైన ఉపాధ్యాయుల బోధన.
- కల్వకోట గ్రామ సర్పంచ్ గుగ్గిల రమేష్.

**మేడిపల్లి:మే 14(తెలంగాణ వాణి)**
ప్రైవేట్‌కు ప్రభుత్వ స్కూళ్లల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయుల విద్యా బోధన ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధ్యమని మేడిపల్లి మండ లం కల్వకోట గ్రామ సర్పంచ్ గుగ్గిల రమేష్ అన్నారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కల్వకోటలో జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు,తల్లిదండ్రులను కల్వకోట గ్రామ సర్పంచ్ గుగ్గిల రమేష్ ఘనంగా సన్మా నించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత తీసు కురావాలని,అత్యధిక మార్కు లు సాధించాలని విద్యార్థుల కు సూచించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు ఈ సంవత్స రం నుండి ప్రైవేట్ కు దీటుగా స్కూల్ యూనిఫామ్ నోట్ బుక్స్ మార్నింగ్ స్నాక్స్ వంటి సదుపాయాలు కల్పిస్తుంద న్నారు.కల్వకోట పిల్లలను చేర్పించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అత్యధిక మార్కులు సాధించిన పిల్లలకు ముందు భవిష్య త్తులో మార్కులు తీసుకురా వాలని కల్వకోట పేరును మొదటి ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేసిన వారు



కొనియాడారు.ఈ కార్యక్రమంలో యువ గ్రామ న్యాయవాది బొడ్డు నరేష్, వార్డు సభ్యులు సుధాకర్, నవీన్,సుమేరా,అనీష్, మోసిన్ పంచాయతీ కార్యదర్శి ఇళయచంద్ర హై స్కూల్,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి రవాణా..

## జెసిబి ట్రాక్టర్ల ను పట్టుకున్న -ఎస్ఐ

**ధర్మారం :మే 14 (తెలంగాణ వాణి)**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మల్లాపూర్ గ్రామంలో గురువారం ఉదయం ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారనే పక్కా సమాచారంతో ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని అక్రమంగా మట్టి తరలిస్తున్న జెసిబి మరియు రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై ఏం ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమంగా మట్టి తవ్వకాలు. రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. జెసిబి రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినట్టు ఎస్సై తెలిపారు.

## పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభం.




**ఇబ్రహీంపట్నం మే 14 (తెలంగాణ వాణి విలేకరి)**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల వనరుల కేంద్రం నుండి మండలంలోని వివిధ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను మండల విద్యాధికారి బండారి మధు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మన తెలంగాణ ప్రభుత్వం ఈసారిపాఠ్యపుస్తకాలను మే నెలలోనే పాఠశాలలకు పంపిణీ చేస్తున్నందున పాఠశాలను తెరిచే నాటికి విద్యార్థులకు కూడా అందివ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం విద్యార్థులకు 9 వస్తువులతో కూడిన కిట్ ను కూడా అందించడం జరుగుతుందని ఒక ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు రవీందర్, శివరాం,ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన రజక సంఘం



**వనపర్తి : మే 14, (తెలంగాణ వాణి ప్రతినిధి)**

: హైదరాబాద్లో బిసి భవన్ లో పదవి బాధ్యత స్వీకరణ మహోత్సవం దాసరి రాజు అజయ్ కుమార్ వాషర్ మ్యాన్ ( రజక ) కోఆపరేషన్ కార్పొరేట్ లిమిటెడ్ వాషర్మన్ చైర్మన్ గా పదవి బాధ్యత స్వీకరణ కార్యక్రమానికి వనపర్తి జిల్లా రజక సంఘం నాయకులు గురువారం పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది.

## ఎరువుల దుకాణాల లైసెన్సుల తనిఖీలు

### రెన్యువల్ చేసుకోని యజమానులపై కఠిన చర్యలు తప్పవు: ఏవో నరసింహారావు



**ఏన్కూర్ : మే 14 ( తెలంగాణ వాణి ప్రతినిధి ):**

ఏన్కూరు మండలంలోని పి.ఎల్.పేట గ్రామంలో ఉన్న శ్రీ సాయి పరమేశ్వరి ట్రేడర్స్ ఎరువుల దుకాణంతో పాటు మండలంలోని మరికొన్ని ఫెర్టిలైజర్ షాపులను వ్యవసాయ అధికారి (ఏవో) నరసింహారావు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల లైసెన్సులు, రికార్డులు, నిల్వలు, విక్రయ వివరాలను పరిశీలించారు. ఎరువుల వ్యాపారులు తప్పనిసరిగా తమ లైసెన్సులను గడువులోగా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. లైసెన్స్ గడువు ముగిసినా పునరుద్ధరణ చేయకుండా వ్యాపారం కొనసాగిస్తే సంబంధిత దుకాణ యజమానులపై వ్యవసాయ శాఖ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో నరసింహారావు తెలిపారు. రైతులకు నాణ్యమైన ఎరువులు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన జగదీశ్ రెడ్డి



**నకిరేకల్ : మే14 ( తెలంగాణ వాణి)**

నకిరేకల్ పట్టణ కేంద్రంలో ఏవీఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపి రెడ్డి గారి సతీమణి కందాల లక్ష్మి ఇటీవల మరణించినందున వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ సభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చెరుకు సుధాకర్, గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున రెడ్డి , బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్న రాజ్ వారితో పాటు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పార్టీ తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# చేప మందు పంపిణీ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండాచర్యలుతీసుకోవాలి

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**

**హుస్నాబాద్ మే 14 (తెలంగాణ వాణి ఆర్ సి)**

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం పంపిణీకి సంబంధించి చేపట్టే విస్తృత ఏర్పాట్లను సహచర మంత్రులతో సమీక్షించించిన మంత్రి పొన్నం ప్రభాకర్.



జూన్ 8న మృగశిర కార్తి ముహూర్తంలో మొదటగా సుమారు 60 వేల మంది ఆస్తమా బాధితులు ప్రసాదం స్వీకరించే అవకాశం.జూన్ 8, 2026న ఉదయం 11:00 గంటలవరకు 24 గంటల పాటు మృగశిర కార్తీ ముహూర్తంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న179 ఏళ్ల చరిత్ర కలిగిన చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో మంత్రులు వాకిటి శ్రీహరి, మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, జిల్లా కలెక్టర్ డా. ప్రియాంక అలా, వివిధ శాఖల అధికారులు, బత్తిని కుటుంబసభ్యులు,సామాజిక సంస్థల ప్రతి నిధులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 179 సంవత్సరాలుగా ప్రజల విశ్వాసం,నమ్మకంగా కొనసాగుతున్న చేప ప్రసాదం కార్యక్రమం హైదరాబాద్ నగర ప్రత్యేకత గానిలిచిందన్నారు. తెలంగాణతో పాటు దేశంలోని పలు రాష్ట్రాలు, విదేశాల నుంచి కూడా వేలాది మంది భక్తులు, ఆస్తమా బాధితులు ఈ కార్యక్రమానికిహాజరవుతారని, ఈసారి సుమారు లక్షలాది మంది ప్రసాదం స్వీకరించే అవకాశం ఉందన్నారు. గత అనుభవాలను సమీక్షించి లోపాలను సరిదిద్దుకుంటూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భారీ జన సామర్థ్యం దృష్ట్యా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు,ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ నిర్వహణ, క్రౌడ్ కంట్రోల్ చర్యలు చేపట్టాలని సూచించారు. పిక్‌పాకెటింగ్, చోరీలు, చైన్ స్నాచింగ్, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమ ప్రాంగణం, పరిసరప్రాంతాల్లో రాత్రంతా పూర్తి స్థాయి లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు,అవసరమైన మందులు, సీపీఆర్ శిక్షణ పొందిన వైద్య సిబ్బందిని, వాలంటీర్లను అందుబాటు లో ఉంచాలని ఆదేశించారు. పోలీస్, ఆర్ అండ్ బీ, జీహెచ్‌ఎంసీ, వాటర్ బోర్డ్, విద్యుత్, రెవెన్యూ, ఆర్టీసీ, రవాణా, ఫిషరీస్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, సమాచార శాఖ సమన్వయంతో పనిచేస్తూ బ్యారికేడింగ్, క్యూ లైన్లు, వాటర్‌ప్రూఫ్ షెడ్లు,టెంట్లు,పారిశుధ్యం, మొబైల్ టాయిలెట్లు, తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, అవగాహన ప్రచారం, అదనపు బస్సు సర్వీసులు, అగ్నిమాపక భద్రత తదితర ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని సూచించారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, 1847లో బత్తిని వీరన్న గౌడ్ ప్రారంభించిన ఈ చేప ప్రసాదం పరంపర 179 సంవత్సరాలుగా ప్రజల విశ్వాసంతోకొనసాగుతుండటం విశేషమన్నారు. ఇటువంటి సాంప్రదాయాలను పరిరక్షించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. భారీ సంఖ్యలో వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన చేపలను తగిన స్థాయిలో అందుబాటులో ఉంచాలని, అదనపు నిల్వ కూడా సిద్ధంగా ఉంచాలని ఫిషరీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం అనంతరం కూడా పరిశుభ్రత చర్యలు సమర్థంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ,దేశ విదేశాల నుంచి వివిధ ప్రాంతాలు, మతాలు, వర్గాలకు చెందిన ప్రజలు విశ్వాసంతో ఈ కార్యక్రమానికి వస్తారని, ఇది అందరి కార్యక్రమమని అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశం లోటీజీఎస్ఆర్టీసీఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్, హైదరాబాద్ రీజినల్ మేనేజర్ సుధా పరిమళ, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేష్, ప్రాంతీయ సమాచాం అధికారిరాములు, ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మనోహర్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీధర్, హైదరాబాద్ ఆర్డీవో రామకృష్ణ,అగర్వాల్ సమాజ్, జైస్వాల్ సమాజ్, ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మార్క్సిజం సిద్ధాంతం అజేయమైనది

**సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**



మార్క్సిజం సిద్ధాంతం అజేయమైనదనీ, అది కింద పడినప్పుడల్లా మరింత రెట్టింపు ఉత్సాహంతో పైకి లేచిందని సీపీఐ(ఎం ) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం తెలిపారు. సీపీఐ (ఎం ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మూడు రోజులపాటు నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభ సూచకంగా గురువారం పార్టీ సీనియర్ నాయకులు సారంపెల్లి మల్లారెడ్డి జెండాను ఆవిష్కరించారు. అనంతరం తమ్మినేని మాట్లాడుతూ పెట్టుబడిదారీ సమాజంలో ఉత్పత్తి పెరుగుదలకు ఉత్పత్తి సాధనాలపై ప్రయివేటు వ్యక్తుల యాజమాన్యం ఆటంకమైనపుడు సామాజిక విప్లవం ద్వారా సోషలిస్టు వ్యవస్థకు పరిణామం చెందటం అనివార్యమని మార్క్స్ నిరూపించాడని చెప్పారు.

ఈ శాస్త్రీయ ప్రతిపాదనలన్నీ మార్క్స్ ఊహించి చేసినవేమీ కావన్నారు. భూమి పుట్టుక నుంచి ప్రకృతి, అందులో భాగమైన మానవ సమాజం నిరంతరాయంగా మారుతూ వస్తోందని చెప్పారు. మార్క్స్ గొప్పదనమంతా గతాన్ని విశ్లేషించి, వర్తమానాన్ని అర్థంచేసుకుని, భవిష్యత్తును అంచనా వేయగలిగాడని వివరించారు . ప్రకృతి, మానవసమాజమూ నిరంతరం అభివృద్ధి వైపు మార్పుచెందుతున్నట్లే అందులో భాగమైన మార్క్సిజం కూడా అభివృద్ధి చెందాల్సి ఉంటుందని చెప్పారు. నూతన అంశాలను ఇముడ్చుకోవటం ద్వారా మార్క్సిజం అభివృద్ధి చెందటం మార్క్స్ కాలంలోనూ జరిగిందని వివరించారు. లెనిన్ కాలంలో అది మరింతగా ముందుకు సాగిందని తెలిపారు. నేడు కూడా అదే జరగాల్సి ఉందన్నారు. నేడు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొంటున్న ప్రతికూల పరిస్థితులు, ఆటంకాలను ఈ దృష్టితో మనం పరిశీలించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. నిజానికి ఈ ఆటంకాలు ఇపుడే కొత్తగా ఏర్పడినవి కావన్నారు. ప్రపంచ శ్రామికోద్యమ చరిత్రంతా పరిశీలిస్తే అనేక సందర్భాలలో ఉద్యమం దారుణంగా దెబ్బతినటం, తిరిగి పుంజుకోవటం, రెట్టింపు బలంతో ముందుకు సాగటం మనం గమనించాలని గుర్తు చేశారు. ఆ ఎత్తు పల్లాలను పరిశీలించి అర్థం చేసుకోవాలని సూచించారు. మార్క్స్, ఎంగెల్స్‌ల కంటే ముందుకూడా కార్మికోద్యమం ఉందన్నారు .అనేక పోరాటాలు జరిగాయని తెలిపారు. ఇంగ్లండ్‌లో పారిశ్రామిక విప్లవం తర్వాత కార్మికవర్గం పెరిగిందన్నారు. యంత్రాలు రావటం వల్ల తాము పని కోల్పోతున్నామనీ, యంత్రాలను ధ్వంసం చేసే ఉద్యమం మొదలుకుని సెయింట్ సైమన్, రాబర్ట్ ఓవెన్, ఫోరియర్ వగైరా ఊహాజనిత సోసలిస్టుల ప్రయోగాల వరకూ శ్రామికుల స్థితి మెరుగుదలకు అనేక విధాల కృషి జరిగిందన్నారు. అయినా శాస్త్రీయమైన సిద్ధాంతం లేకపోవటం వల్ల కార్మికోద్యమం అనేక వైఫల్యాలకు గురైందని తెలిపారు . విస్తరణకు కూడా ఆటంకాలేర్పడ్డాయని చెప్పారు. ఈ ఆటంకాల నుండే కార్మికవర్గ విముక్తికి విప్లవ సిద్ధాంతం అవసరమేర్పడిందని తెలిపారు. ఈ అవసరం నుండే 1948లో మార్క్, ఎంగెల్స్‌లు ఉమ్మడిగా రచించిన 'కమ్యూనిస్టు ప్రణాళిక' కార్మిక వర్గానికి సిద్ధాంత ఆయుధంగా అందించబడిందన్నారు.శాస్త్రీయ సిద్ధాంతం ఆవిర్భవించాక అనేక ప్రాంతాలకు, దేశాలకు కార్మికోద్యమం వ్యాప్తి చెందిందని తెలిపారు. ఫ్రాన్స్, జర్మనీ, బెల్జియం ఇంకా అనేక యూరోప్ దేశాలకు ఉద్యమం విస్తరించిందన్నారు. అంతర్జాతీయ సంస్థ ఏర్పడటం వల్ల మరిన్ని దేశాలకు ఉద్యమం విస్తరించిందని గుర్తు చేశారు. అనేక దేశాలలో 'సోషల్ డెమొక్రటిక్ పార్టీ' పేరుతో కార్మికుల రాజకీయ పార్టీలు ఏర్పడ్డాయని చెప్పారు. అయితే వీటన్నింటి సమన్వయం కోసం మరో ఇంటర్ నేషనల్ సంస్థ అవసరమైందని తెలిపారు. ఆ ఆటంకాన్ని అధిగమిస్తూ ఎంగెల్స్ నాయకత్వంలోరెండో ఇంటర్నేషనల్ ఏర్పడిందన్నారు. 1870 నుంచి 1900 వరకూ కార్పొరేట్ల ధనికుల పెట్టుబడి బాగా పోగుబడింది. మార్కెట్ల కోసం వీరి గుత్తాధిపత్యంతో అనేక వలసలు ఏర్పడ్డాయన్నారు. మరోవైపు పారిశ్రామికాభివృద్ధి వల్ల కార్మికోద్యమాలు బలపడ్డాయని చెప్పారు. 1902లో రష్యన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఏర్పడిందన్నారు. ట్రాట్స్కీ, ప్లెఖనోవ్‌లు ప్రముఖ నాయకులుగా ఉన్నారన్నారు. వారి ప్రభావంతో లెనిన్, స్టాలిన్‌లు రంగంలోకి వచ్చారని తెలిపారు . ప్రతి దేశ కమ్యూనిస్టు పార్టీ ఆ దేశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంతర్యుద్ధం ప్రారంభించాలని కార్మిక ప్రభుత్వాల ఏర్పాటుకు ప్రయత్నించాలని లెనిన్ వాదించాడని గుర్తు చేశారు. కమ్యూనిస్టు ఉద్యమ పురోభివృద్ధికున్న ఈ ముఖ్యమైన ఆటంకం తొలగితే, మిగతా ఆటంకాలు బలహీనమవటం, ఉద్యమాలు తిరిగి ఉత్సాహంగా సాగటం తప్పక జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్, జూలకంటి రంగారెడ్డి, ఎండి అబ్బాస్, జి.నాగయ్య పాల్గొన్నారు.

# చివరి ధాన్యం గింజవరకు కొనుగోలు చేస్తాం



, కూసుమంచి :రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను చివరి గింజ వరకు మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం పాలేరు లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ప్రస్తుత సీజన్‌లో రూ.22 వేల కోట్ల వ్యయంతో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. హమాలీల కొరత ఉన్నప్పటికీ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామని, వచ్చే 15 రోజుల పాటు లారీలను కేవలం ధాన్యం రవాణాకే కేటాయించినట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు, హమాలీ కార్మికులు మిల్లర్లు బస్తాకు 6 నుంచి 10 కేజీల వరకు తరుగు తీస్తున్నారని, లారీ యజమానులు ఒక్కో బస్తాకు రూ.5 చొప్పున రైతుల వద్ద నుంచి వసూలు చేస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇకపై ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దివాకర్ టీఎస్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దివాకర్, సీపీ సునీల్ దత్ తదితరులు పాల్గొన్నారు.

### "మావో" మాజీ అగ్రనేత తిప్పిరి తిరుపతిని కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల:మే 14(తెలంగాణ వాణి)**

మావోయిస్టు మాజీ అగ్రనేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ ఇటీవల జనజీవన స్రవంతిలో కలవగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు దేవ్ జీని కోరుట్ల పట్ట ణంలోని ఆయన సోదరుడు తిప్పిరి గంగాధర్ స్వగృహం లో కలిశారు. ఈ సందర్భంగా రాజకీయాలపై ఇతర అంశా లపై చర్చించారు. జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు తిరుమల గంగాధర్, నాయకులు పుప్పాల ప్రభా కర్,కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి,ఎలిశెట్టి భూమారెడ్డి, ఎతిరాజం నర్సయ్య,నజ్జు తదితరులు పాల్గొన్నారు.





## తడసిన ధాన్యం చివరి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు.

**కోరుట్ల:మే 14 (తెలంగాణ వాణి)**

నియోజక వర్గంలో బుధవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. గురువా రం కోరుట్ల నియోజకవర్గం పరిధిలోని మెట్పల్లి మండలం విట్టంపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి బుధవారం అర్ధ రాత్రి కురిసిన వర్షానికి తడిసి న ధాన్యాన్ని వెంటనే కొనుగో లు చేసి రైస్ మిల్లులకు తర లించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు టెలిఫోన్ లో సంబంధిత అధికారులతో కృష్ణారావు మాట్లాడారు. వెంటనే ధాన్యం కొనుగోలుకు తక్షణం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, స్థానిక సర్పంచ్ శ్రీమతి, చిరంజీవి,గ్రామ పంచాయతీకి చెందిన వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ,వీడీసీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## త్వరితగతిన ధాన్యం తరలించాలి : అదనపు కలెక్టర్

గంభీరావుపేట : కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో మల్లారెడ్డిపేట, ముస్తాఫానగర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం తనిఖీ చేశారు. లారీల కొరత లేకుండా వాహనాలను సమకూర్చాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. అలాగే గంభీరావుపేట మండలం లింగన్నపేటలోని శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్, లక్ష్మీనారాయణ ఇండస్ట్రీస్, కొత్తపల్లిలోని వాయుపుత్ర ఇండస్ట్రీస్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తనిఖీ చేసి ధాన్యం లారీలను వెంటవెంటనే అన్ లోడింగ్ చేయించాలని ఆదేశించారు. హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంభీరావుపేట తహసీల్దార్ మారుతి రెడ్డి, అధికారులు, కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి : ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

కందనూల్ : గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా చిరు వ్యాపారులు ఆర్థికంగా ఎదగాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఆకాంక్షించారు. మహిళల ఉపాధి కల్పనకు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామీణ కూట బ్యాంకు శాఖ కార్యాలయాన్ని గురువారం ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ చంద్రశేఖర్ బ్యాంకు అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆర్థికంగా ఆదుకునేందుకే గ్రామీణ కూట బ్యాంకు ఆధ్వర్యంలో రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు రుణాలతో పాటు చైతన్య, సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామన్నారు.

నంతరం ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్బీఐ నిబంధనల ప్రకారం అందించే రుణాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకుని సకాలంలో తిరిగి చెల్లించాలని సూచించారు. అనంతరం ఆరుగురు మహిళలకు ఎమ్మెల్యే రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ వెంకటేష్, బ్రాంచ్ మేనేజర్ నరేష్, సపోర్టింగ్ మేనేజర్ మాణిక్యం, మున్సిపల్ చైర్మన్ సునీంద్ర కుమార్, వైస్ చైర్మన్ బాదం రమేష్, కౌన్సిలర్లు శ్రీనివాసులు, శంకర్, సింధు, చంద్రకళ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కా రాజ్ కుమార్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులుతో పాటు పలువురు నాయకులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



# పసిడి పరుగులు.. వెండి షాక్

**హైదరాబాద్, మే 14** దేశంలో బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా భారీగా పెరిగి సామాన్యులకు షాక్ ఇచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతో పాటు కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాలు పెంచిన నేపథ్యంలో పసిడి ధరలు కొత్త గరిష్ఠాలను తాకుతున్నాయి. బులియన్ మార్కెట్‌లో నేడు బంగారం ధరలు దాదాపు రూ.14 వేల మేర ఎగబాకగా, వెండి ధర కిలోకు రూ.20 వేల వరకు పెరిగింది. గుడ్ రిటర్న్స్ వివరాల ప్రకారం, బుధవారం ఉదయం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,67,890కు చేరింది. గత ముగింపుతో పోలిస్తే ధర ఏకంగా రూ.13,910 పెరిగింది. అదే సమయంలో 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.12,750 పెరిగి రూ.1,53,900కు చేరుకుంది. వెండి ధర కూడా భారీగా పెరిగి కిలోకు రూ.3.10 లక్షల వద్ద ట్రేడవుతోంది. ఇతర ప్రధాన నగరాల్లో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,68,000కు చేరుకోగా, ఢిల్లీలో రూ.1,68,040 వద్ద కొనసాగుతోంది. ముంబైలో కూడా ధర రూ.1,67,890కు చేరింది. 22 క్యారెట్ల బంగారం ధర చెన్నైలో రూ.1,54,000గా ఉండగా, ఢిల్లీలో రూ.1,54,050, ముంబైలో రూ.1,53,900 వద్ద నమోదైంది. వెండి ధరలు కూడా దేశవ్యాప్తంగా భారీగా పెరిగాయి. అనేక నగరాల్లో కిలో వెండి రూ.3.10 లక్షలకు చేరగా, కేరళలో మాత్రం ధర మరింత ఎగబాకి రూ.3.30 లక్షల వద్ద ట్రేడవుతోంది. దీంతో బంగారం, వెండి కొనుగోలు చేయాలనుకుంటున్న వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయిలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం 24 క్యారెట్ల ఔన్స్ బంగారం ధర 4,704 డాలర్ల వద్ద ఉండగా, వెండి ఔన్స్ ధర 86 డాలర్లుగా నమోదైంది. ఇదే సమయంలో రూపాయి మారకం విలువ చరిత్రాత్మక కనిష్ఠాలను తాకడంతో కరెంట్ అకౌంట్ లోటును తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల బంగారం, వెండిపై దిగుమతి సుంకాలను పెంచింది. ఈ నిర్ణయం కూడా దేశీయ మార్కెట్‌లో ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా మారిందని బులియన్ వ్యాపారులు చెబుతున్నారు.

# పన్ను లేకుండా 15 లక్షల ఆదాయం

## ఇలా ప్లాన్ చేస్తే సాధ్యమే

**న్యూఢిల్లీ, మే 14** కొత్త పన్ను విధానంలో మినహాయింపులు తక్కువగా ఉంటాయని చాలామంది భావిస్తుంటారు. అయితే సరైన ఆర్థిక ప్రణాళికతో ఏడాదికి రూ.15 లక్షల వరకు ఆదాయం ఉన్న ఉద్యోగులు కూడా పన్ను భారం లేకుండా ఉండే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్టాండర్డ్ డిడక్షన్, ఎన్పీఎస్ మినహాయింపులు, కొన్ని ప్రత్యేక అలవెన్సులను సద్వినియోగం చేసుకుంటే పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని వివరిస్తున్నారు. కొత్త పన్ను విధానంలో వేతన జీవులకు ప్రభుత్వం రూ.75 వేల స్టాండర్డ్ డిడక్షన్‌ను కల్పిస్తోంది. అంటే మొత్తం వార్షిక ఆదాయం నుంచి ఈ మొత్తాన్ని నేరుగా తగ్గించి పన్ను లెక్కిస్తారు. అలాగే యజమాని ఉద్యోగి ఎన్పీఎస్ ఖాతాలో జమ చేసే మొత్తంపై కూడా మినహాయింపు ఉంటుంది. బేసిక్ జీతంలో 10 శాతం నుంచి 14 శాతం వరకు కంపెనీ జమ చేసే మొత్తాన్ని పన్ను పరిధిలోకి తీసుకోరు. దీంతో పన్ను చెల్లించాల్సిన ఆదాయం మరింత తగ్గుతుంది. ఇక పదవీ విరమణ సమయంలో వచ్చే గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌లపై కూడా రూ.25 లక్షల వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది. దివ్యాంగ ఉద్యోగులకు రవాణా అలవెన్సుపై నెలకు రూ.3,200 వరకు మినహాయింపు ఉంటుంది. అదనంగా ఆఫీస్ పనుల కోసం అయ్యే కన్వేయన్స్, డైలీ అలవెన్స్, హెల్పర్ ఖర్చుల రీయింబర్స్‌మెంట్‌పై కూడా పన్ను మినహాయింపులు వర్తిస్తాయి. ప్రస్తుతం కొత్త పన్ను విధానంలో పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం రూ.12 లక్షల లోపు ఉంటే సెక్షన్ 87ఏ కింద పూర్తి పన్ను రాయితీ లభిస్తోంది. అంటే స్టాండర్డ్ డిడక్షన్, ఎన్పీఎస్ కంట్రిబ్యూషన్, ఇతర ట్యాక్స్ ఫ్రీ అలవెన్సులు పోను మిగిలే ఆదాయం రూ.12 లక్షలకు లోపే ఉంటే ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. అయితే ఇది ప్రతి ఒక్కరికీ ఒకే విధంగా వర్తించదని నిపుణులు చెబుతున్నారు. ఉద్యోగి జీత నిర్మాణం, కంపెనీ అందించే అలవెన్సులు, ఎన్పీఎస్ సదుపాయాలపై ఈ ప్రయోజనాలు ఆధారపడి ఉంటాయని పేర్కొంటున్నారు. సరైన ఆర్థిక ప్రణాళికతో ముందుగానే జీత నిర్మాణాన్ని సర్దుబాటు చేసుకుంటే పన్ను భారాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు.




# తెలుగు రాష్ట్రాల్లో అమేజాన్ బజార్ దూకుడు

**హైదరాబాద్, మే 14** భారత ఈ-కామర్స్ రంగంలో ప్రముఖ సంస్థ ఔఅమేజాన్ ఇండియారి చెందిన 'అమేజాన్ బజార్' తెలుగు రాష్ట్రాల్లో వేగంగా విస్తరిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో గత ఏడాదితో పోలిస్తే ఆర్డర్ల సంఖ్య నాలుగు రెట్లు పెరగడం విశేషంగా మారింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరం ఈ వృద్ధికి కేంద్రంగా నిలవగా, విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, వరంగల్ నగరాలు కూడా మంచి వృద్ధిని నమోదు చేశాయి. 2026 ప్రారంభ నెలల్లోనే హైదరాబాద్‌లో ఆర్డర్లు ఆరు రెట్లు పెరిగినట్లు సంస్థ వెల్లడించింది. బడ్జెట్ వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని రూ.99 నుంచే ఉత్పత్తులు అందుబాటులో ఉంచడం, ఉచిత డెలివరీ వంటి సౌకర్యాలు వినియోగదారులను విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా తక్కువ ధరల్లో ఫ్యాషన్, గృహోపకరణాలు, మొబైల్ యాక్సెసరీస్ లభించడం వల్ల చిన్న పట్టణాల్లో కూడా ఆన్‌లైన్ కొనుగోళ్లు గణనీయంగా పెరుగుతున్నాయి. అమేజాన్ బజార్‌లో మహిళల ఫ్యాషన్ విభాగం అత్యధిక ఆదరణ పొందుతోంది. చీరలు, కుర్తాలు, ఫ్యాషన్ నగల కొనుగోళ్లు భారీగా పెరగడంతో ఈ విభాగం ఆరు రెట్ల వృద్ధిని నమోదు చేసింది. అదే సమయంలో గృహ, వంటగది ఉత్పత్తుల విభాగం ఎనిమిది రెట్లు పెరిగి అత్యధిక వృద్ధిని సాధించింది. ఇంటి అలంకరణ వస్తువులు, కిచెన్ సామగ్రికి భారీ డిమాండ్ కనిపిస్తోంది. ఇక మొబైల్ కవర్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాల విక్రయాలతో ఎలక్ట్రానిక్ యాక్సెసరీస్ విభాగం నాలుగు రెట్లు పెరిగింది.




టియర్-2, టియర్-3 పట్టణాల్లో వినియోగదారుల కొనుగోలు ధోరణిలో వచ్చిన మార్పులే ఈ వృద్ధికి ప్రధాన కారణమని అమేజాన్ బజార్ విభాగాధిపతి సమీర్ లాల్వాని తెలిపారు. గ్రామీణ, చిన్న పట్టణ ప్రాంతాల్లో కూడా ఆన్‌లైన్ షాపింగ్‌పై ఆసక్తి పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అమేజాన్ బజార్ ద్వారా స్థానిక వ్యాపారులకు కూడా మంచి అవకాశాలు లభిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 75 వేల మందికి పైగా విక్రేతలు ఉండగా, వారిలో 1,200 మందికి పైగా అమేజాన్ బజార్ వేదికగా తమ ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. విక్రేతల సంఖ్య 2.4 రెట్లు పెరగడంతో పాటు, వినియోగదారులకు అందుబాటులో ఉన్న ఉత్పత్తుల ఎంపిక కూడా 2.5 రెట్లు విస్తరించింది. డెలివరీ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు అమేజాన్ తెలుగు రాష్ట్రాల్లో ఎనిమిది ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలు, మూడు సార్టేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. రాబోయే రోజుల్లో మరిన్ని చిన్న పట్టణాలకు సేవలను విస్తరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

# కొత్త ఏడు సీట్ల వాహనం విడుదల



**న్యూఢిల్లీ, మే 14** జపాన్‌కు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ నిస్సాన్ భారత మార్కెట్లో కొత్త ఏడు సీట్ల క్రీడా వినియోగ వాహనం 'గ్రావైట్'ను ప్రవేశపెట్టి వినియోగదారుల దృష్టిని ఆకర్షిస్తోంది. కుటుంబ అవసరాలు, సుదూర ప్రయాణాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ వాహనం తక్కువ ధరకే ఆధునిక సౌకర్యాలను అందించనున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ప్రారంభ ఎక్స్ షోరూమ్ ధర రూ.5.65 లక్షల నుంచి ఉండొచ్చని సమాచారం. కొత్త గ్రావైట్ వాహనం ఆకర్షణీయమైన రూపకల్పనతో యువతను ఆకట్టుకుంటోంది. ముందుభాగంలో భారీ గ్రిల్, ఎల్ఈడీ పగటి వెలుగుల దీపాలు, స్పోర్టీ నమూనా ఈ వాహనానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. వాహనం లోపల ఏడు మందికి సౌకర్యవంతమైన సీటింగ్ ఏర్పాటు చేశారు. పెద్ద టచ్‌స్క్రీన్ వినోద వ్యవస్థ, డిజిటల్ మీటర్ ప్యానల్, వైర్‌లెస్ కనెక్టివిటీ, ఆటోమేటిక్ ఉష్ణోగ్రత నియంత్రణ వంటి ఆధునిక సౌకర్యాలు ఇందులో అందుబాటులో ఉన్నాయి. ఇంజన్ విభాగంలో ఒక లీటర్ టర్బో పెట్రోల్ ఇంజన్‌ను అందించనున్నట్లు తెలుస్తోంది. ఇది మంచి మైలేజీతో పాటు శక్తివంతమైన పనితీరును అందిస్తుందని కంపెనీ పేర్కొంది. మాన్యువల్, ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఎంపికలు ఉండటంతో నగర ప్రయాణాలు, జాతీయ రహదారులపై ప్రయాణాలకు కూడా అనుకూలంగా ఉంటుంది. భద్రతా అంశాల విషయంలో కూడా కంపెనీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. బహుళ గాలి సంచులు, యాంటీ లాక్ బ్రేకింగ్ వ్యవస్థ, ఎలక్ట్రానిక్ బ్రేక్ పంపిణీ వ్యవస్థ, వెనుక పార్కింగ్ కెమెరా వంటి భద్రతా సౌకర్యాలు ఇందులో ఉన్నాయి. భారత మార్కెట్లో ఈ వాహనం రెనాల్ట్ ట్రైబర్, మారుతి ఎర్టిగా, కియా కేరెన్స్ వంటి వాహనాలకు పోటీగా నిలవనుంది. తక్కువ ధరలో ఏడు సీట్ల వాహనం కోసం ఎదురుచూస్తున్న మధ్యతరగతి కుటుంబాలకు ఇది మంచి ఎంపికగా మారొచ్చని ఆటో రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దేశంలో క్రీడా వినియోగ వాహనాలు, బహుళ ప్రయోజన వాహనాల డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో నిస్సాన్ ఈ కొత్త మోడల్‌ను తీసుకొచ్చింది. బుకింగ్, డెలివరీ వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

# ఐస్‌క్రీమ్ రంగంలోకి 'వంతారా'

**ముంబై, మే 14** జంతు సంక్షేమం, వన్యప్రాణుల సంరక్షణకు గుర్తింపు పొందిన రిలయన్స్ ఫౌండేషన్‌కు చెందిన 'వంతారా' ఇప్పుడు కొత్త వ్యాపార రంగంలోకి అడుగుపెట్టింది. ముంబైలోని జియో వరల్డ్ డ్రైవ్‌లో 'వంతారా క్రీమరీ' పేరుతో ప్రత్యేక ఐస్‌క్రీమ్ కేంద్రాన్ని ప్రారంభించి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ కొత్త ప్రారంభం సామాజిక మాధ్యమాల్లో విస్తృత చర్చకు దారితీసింది. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో వన్యప్రాణుల సంరక్షణ కోసం అనంత్ అంబానీ ఆధ్వర్యంలో ప్రారంభమైన 'వంతారా' ప్రాజెక్ట్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఇప్పుడు అదే పేరుతో ఆహార రంగంలోకి ప్రవేశించడం ఆసక్తికరంగా మారింది. చేతితో తయారుచేసే ప్రత్యేక ఐస్‌క్రీమ్‌లు, తక్కువ పరిమాణంలో నాణ్యతను కాపాడుతూ తయారీ చేయడం ఈ బ్రాండ్ ప్రత్యేకతగా చెబుతున్నారు. ఈ కొత్త వ్యాపారాన్ని ప్రకటిస్తూ వంతారా తన అధికారిక సామాజిక మాధ్యమ ఖాతాలో ఒక కృత్రిమ మేధస్సు ఆధారిత ప్రకటన చిత్రాన్ని విడుదల చేసింది. ముంబై రద్దీ వీధుల్లో 'వంతారా క్రీమరీ' వాహనం పరిగెడుతుండగా, దాని వెంట ఒక పులి పరుగెత్తుతూ కనిపించే ఆ దృశ్యాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. వన్యప్రాణుల గుర్తింపును కొత్త వ్యాపార ఆలోచనతో మేళవించే ప్రయత్నంగా దీనిని భావిస్తున్నారు. వంతారా క్రీమరీలో మొత్తం 17 రకాల ఐస్‌క్రీమ్ రుచులు అందుబాటులోకి తీసుకొచ్చారు. భారతీయ రుచులను దృష్టిలో పెట్టుకుని ఫిల్టర్ కాఫీ, నిమ్మరసం సోర్బెట్, జామ-మిరపపొడి, మలై కుల్ఫీ వంటి ప్రత్యేక రుచులను రూపొందించినట్లు కంపెనీ తెలిపింది. ప్రారంభమైన కొద్ది గంటల్లోనే ఈ బ్రాండ్ సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా ట్రెండ్ అయింది. జామ్‌నగర్‌లో 3,500 ఎకరాల్లో విస్తరించిన వంతారా ప్రాజెక్ట్ జంతు రక్షణ, సంరక్షణ, పునరావాస కార్యక్రమాలకు కేంద్రంగా నిలిచింది. 2024లో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. ఇప్పుడు ఐస్‌క్రీమ్ రంగంలోకి ప్రవేశించడం ద్వారా యువ వినియోగదారులను ఆకర్షించడమే కాకుండా, తన బ్రాండ్ విస్తరణకు కొత్త దిశలో అడుగులు వేస్తోందని ఆహార, బ్రాండింగ్ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



# రూపాయి పతనం.. చరిత్రలోనే కనిష్ఠం

**ముంబై, మే 14** అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల ప్రభావంతో భారత రూపాయి విలువ మరోసారి భారీగా క్షీణించింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ మంగళవారం 40 పైసలు కోల్పోయి చరిత్రలోనే కనిష్ఠ స్థాయి 95.68 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో పెరుగుతున్న అనిశ్చితి, ముడి చమురు ధరల పెరుగుదల, విదేశీ మారక ద్రవ్య మార్కెట్‌లో ఒత్తిడి కారణంగా రూపాయి తీవ్ర బలహీనతను ఎదుర్కొంటోంది. పశ్చిమాసియాలో అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రమవుతుండటంతో ప్రపంచ మార్కెట్లలో ఆందోళన నెలకొంది. ఇంధన సరఫరాపై భయాలు పెరగడంతో పెట్టుబడిదారులు డాలర్ వైపు మొగ్గుచూపుతున్నారు. దీంతో అభివృద్ధి చెందుతున్న దేశాల కరెన్సీలు ఒత్తిడికి గురవుతున్నాయి. భారత రూపాయి కూడా అదే ప్రభావాన్ని ఎదుర్కొంటోంది. మంగళవారం ఉదయం 95.57 వద్ద ప్రారంభమైన రూపాయి..



ట్రేడింగ్ సమయంలో మరింత బలహీనపడి 95.74 వరకు పడిపోయింది. చివరకు 95.68 వద్ద స్థిరపడింది. ఇప్పటికే సోమవారం కూడా రూపాయి 79 పైసలు కోల్పోవడంతో వరుసగా రెండు రోజుల్లో భారీ పతనం నమోదైంది. అమెరికా మద్దతుతో వచ్చిన శాంతి ప్రతిపాదనను ఇరాన్ తిరస్కరించడంతో అంతర్జాతీయ మార్కెట్లలో భయాందోళనలు పెరిగాయని ఫారెక్స్ నిపుణులు చెబుతున్నారు. మరోవైపు దేశంలో చమురు వినియోగాన్ని తగ్గించాలని, బంగారం కొనుగోళ్లను నియంత్రించాలని ప్రధాని చేసిన సూచనలు కూడా కరెన్సీ మార్కెట్‌పై ప్రభావం చూపినట్లు విశ్లేషిస్తున్నారు. రూపాయి బలహీనతతో దిగుమతుల వ్యయం మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా చమురు దిగుమతులపై ఆధారపడే భారత్‌కు ఇది పెద్ద సవాలుగా మారనుంది. ఇంధన ధరలు పెరిగితే ద్రవ్యోల్బణం కూడా అధికమయ్యే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.



## శర్వానంద్--శ్రీను వైట్ల క్రేజీ కాంబో.. హీరోయిన్‌గా మానస!

శర్వానంద్ వరుస విజయాలతో దూసుకుపోతూ ఇప్పుడు కామెడీ కింగ్ శ్రీను వైట్లతో కొత్త ప్రాజెక్ట్‌ను ఖరారు చేశారు. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో కూడిన ఈ సినిమా వినోదానికి సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్ జోడించబోతున్నట్లు సమాచారం. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత అనిల్ సుంకర నిర్మాణంలో జులై 2026 నుంచి షూటింగ్ ప్రారంభమై వచ్చే సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో శర్వానంద్ సరసన నటించబోయే హీరోయిన్‌గా మొదట పూజా హెగ్డే, మమితా బైజు వంటి స్టార్ హీరోయిన్ల పేర్లు ప్రచారంలోకి వచ్చినా తాజా సమాచారం ప్రకారం 'మిస్ ఇండియా' రన్నరప్ మానస వారణాసి ఎంపికైనట్లు టాలీవుడ్ టాక్. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాలో తన నటనతో మానస మంచి గుర్తింపు తెచ్చుకుంది. దాంతో మానస, శర్వాతో జోడీ కట్టడం ఫ్రెష్ ఫీల్‌ను తెస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ తుది దశలో ఉంది. త్వరలోనే హీరోయిన్‌తో పాటు ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రస్తుతం సంపత్ నంది దర్శకత్వంలో 1960ల నాటి పీరియడ్ డ్రామా 'భోగి' షూటింగ్‌లో శర్వానంద్ బిజీగా ఉన్నారు. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఉత్తర తెలంగాణ – మహారాష్ట్ర ప్రాంతాలతో ముడిపడిన ఈ పీరియాడిక్ స్టోరీని పాన్ ఇండియా రేంజ్‌లో నిర్మిస్తున్నారు. ఇందులో రోహిత్ పాఠక్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ నిర్మించిన ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. 'భోగి' చిత్రం ఆగష్టు 28, 2026న థియేటర్లలో విడుదల కానుంది.

## వన్స్‌మోర్.. అల్లు అర్జున్‌తో 'బుట్టబొమ్మ' రొమాన్స్..!



టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ ప్రస్తుతం రాకా సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఇదిలా ఉంటే మరోవైపు తమిళ దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చేశాడు. ఏఏ23గా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్ అయ్యేలా చేస్తోంది. పొడుగు కాళ్ల సుందరి పూజా హెగ్డే ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుందట.

పూజా హెగ్డే ఇప్పటికే బన్నీతో కలిసి దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురంలో సినిమాల్లో నటించింది. సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసిన ఈ బుట్టబొమ్మ మరోసారి అల్లు అర్జున్‌తో నటించబోతుందన్న వార్తను మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు, ఫాలోవర్లు ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఏఏ23 ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. అల్లు అర్జున్ నటిస్తోన్న రాకా షూటింగ్ పూర్తయిన తర్వాత ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. గతేడాది రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటించిన కూలీ సినిమాలో మోనికా సాంగ్‌లో మెరిసింది. విజయ్‌తో నటించిన జయనాయగన్ విడుదలకు రెడీ అవుతోంది. తెలుగులో దుల్కర్ సల్మాన్ ణు41లో హీరోయిన్‌గా నటిస్తోంది. మరోవైపు తమిళంలో నటిస్తోన్న కాంచన 4 చిత్రీకరణ దశలో ఉంది.



## ఇక 7 రోజులు మాత్రమే'.. బర్త్ డేకు బిగ్ సర్‌ప్రైజ్

జూనియర్ ఎన్టీఆర్– ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తోన్న పీరియాడికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ డ్రాగన్(ప్రచారంలో ఉన్న టైటిల్). ఈ చిత్రంలో కాంతార బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమా అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈనెల 20న యంగ్ టైగర్ బర్త్ డేకు ఏదైనా సర్‌ప్రైజ్ ఇస్తారా? అని వెయిటింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ నెల 20న జూనియర్ బర్త్ డే సందర్భంగా డ్రాగన్ ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. ఇంకా కేవలం 7 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని చిత్ర బృందం ట్వీట్ చేసింది. దీంతో యంగ్ టైగర్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా.. ఈ చిత్రాన్ని నందమూరి కల్యాణ్‌రామ్, నవీన్ యేర్నేని, వై. రవిశంకర్, కొసరాజు హరికృష్ణ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది థియేటర్లలో సందడి చేయనుంది.



## సమంత 'మా ఇంటి బంగారం' కొత్త రిలీజ్ డేట్.. యాంగ్రీ లుక్‌తో అదిరిపోయిన పోస్టర్!

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మా ఇంటి బంగారం'పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ ఆసక్తి నెలకొంది. ఫీమేల్ సెంట్రిక్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ప్రముఖ దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తుండటంతో సినీ అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. మొదట ఈ సినిమాను మే 15న విడుదల చేయాలని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ మూవీ రిలీజ్ వాయిదా పడింది. దీంతో అభిమానులు కొత్త రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. తాజాగా చిత్రబృందం అధికారిక ప్రకటనతో క్లారిటీ ఇచ్చింది. 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సంప్రదాయ పట్టుచీరలో కనిపిస్తున్న సమంత చేతిలో తుపాకీ పట్టుకుని సీరియస్, యాంగ్రీ లుక్‌లో కనిపించడం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. పోస్టర్‌ను చూస్తుంటే సినిమాలో ఆమె పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతుందనే అభిప్రాయం అభిమానుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఈ సినిమాపై మంచి బజ్ ఏర్పడగా.. తాజా పోస్టర్ ఆ హైప్‌ను మరింత పెంచింది. ముఖ్యంగా సమంత గత కొంతకాలంగా విభిన్న కథలను ఎంచుకుంటూ నటిగా కొత్త కోణాలను చూపిస్తోంది. ఈ క్రమంలో 'మా ఇంటి బంగారం' కూడా ఆమె కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ చిత్రాన్ని ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడు సంతోష్ నారాయణ్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటం మరో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు సినిమాకు అదనపు బలంగా నిలుస్తాయని అభిమానులు ఆశిస్తున్నారు. ఇక సమంతకు గత కొంతకాలంగా సోలో హిట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో 'మా ఇంటి బంగారం' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.



## ఉదయ్ కిరణ్ హీరోయిన్ మూవీ.. రిలీజ్ ఎప్పుడంటే?

నాజర్, అంజలి ప్రధాన పాత్రల్లో వస్తోన్న ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్ ముసలోడికి దసరా పండుగ. ఈ సినిమాకు మనోహర్ దర్శకత్వం వహించారు. రమణా ఫిలిమ్స్ బ్యానర్‌పై నిర్మాత రమణ వాళ్లె నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా మే 15న థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సందర్భంగా నిర్మాత రమణ మాట్లాడుతూ.. "ప్రేక్షకులు థియేటర్‌కు వస్తే రెండు గంటల పాటు కష్టాలన్నీ మర్చిపోయి హాయిగా నవ్వుకునేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాం. సినిమా అవుట్‌పుట్ పట్ల మేము చాలా ఆత్మవిశ్వాసంతో ఉన్నాం. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమా ప్రతి ఒక్కరికి నచ్చుతుందని నమ్మకముంది. ఈ సినిమాను మా పితృ సమానులు దివంగత దర్శకుడు ఈవీవీ సత్యనారాయణకు అంకితమిస్తున్నాం" అని తెలిపారు. ఈ సినిమాలో అనిత (నువ్వు నేను ఫేం), కోవై సరళ, శరణ్య, సత్య కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీకి డి. ఇమాన్ సంగీతమందించారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S) Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com